నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య 18 వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 5 మే 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 192

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ అష్టమి ఉ.11.59, ఆశ్లేష సా.6.07 వరకు, వర్జ్యం ఉ.6.44 నుంచి 8.21 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.21 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు

## తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగళ్ల వానలు



3లో

### 13 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో వడగండ్ల వానలు, మరికొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంటుందని తెలిపింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వండగండ్ల వానలు కురుస్తాయని పేర్కొంది.

## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న మంత్రి నాదెండ్ల

- ఏలూరు జిల్లా భీమడోలు వద్ద రోడ్డు ప్రమాదం
- ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఇన్నోవా : ఇద్దరికి తీవ్ర గాయాలు
- మంత్రి నాదెండ్ల మనోహర్ కాన్వాయ్ ఆపి సహాయ చర్యలు



2లో

# బోధకులు వద్దు...
# భాగస్వాములు కావాలి

- భారత్‌తో యూరప్ సన్నిహిత సంబంధాలుండాలి
- ఇందుకు స్నేహ స్వభావం, పరస్పర ఆసక్తి ఉండాలి
- యూరప్ దేశాలు వాస్తవిక వైపు అడుగులు వేయగలరా అని నిలదీత
- మీ సమస్యలు ప్రపంచ సమస్యలుగా చూపిస్తున్నారని ఆగ్రహం
- యూరప్ దేశాధినేతలతో సమావేశమైన భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్



భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ యూరప్ దేశాధినేతలతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. భారత్తో యూరప్ సన్నిహిత సంబంధాలు నెలకొల్పాలంటే స్నేహస్వభావం, పరస్పర ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. ప్రపంచం ఎలా పని చేస్తుందో గమనించాలని సూచించారు. న్యూఢిల్లీ ప్రపంచ దేశాల వైపు చూసినప్పుడు బోధకుల కోసం కాకుండా..భాగస్వాముల కోసం ఎదురు చూస్తోందని వ్యాఖ్యానించారు.

వివరాలు-6లో

# మహానాడు ఏర్పాట్లపై
# చంద్రబాబు సమీక్ష

- 18 నాటికి రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీలు పూర్తి చేయాలని ఆదేశం
- కడపలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు
- మిగిలిన నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ చేస్తామన్న సీఎం చంద్రబాబు
- ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేసినా వైసీపీ చౌకబారు విమర్శలు, తిప్పికొట్టండని శ్రేణులకు సూచన
- కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు



2లో

అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం చాలా బాగా జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సభ విజయవంతానికి కృాషి చేసిన కార్యకర్తలు, నేతలందరినీ అభినందిస్తున్నా.నని టెలీకాన్ఫరెన్స్ లో వివరించారు. రాష్ట్రానికి గతంలో ప్రధాని నరేంద్రమోదీ వచ్చినప్పటికీ ఈసారి అన్నింటినీ మరిపించేలా ఈ సభ జరిగిందన్నారు. రాజధాని పనుల పున:ప్రారంభం కార్యక్రమంతో దేశం, ప్రపంచం దృాష్టి అమరావతిపై మళ్లింది. ప్రజలు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి సభకు వచ్చి వెళ్లేదాకా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. అమరావతి ఆవశ్యకతను తెలియజేసేందుకు, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రధాని చేతుల మీదుగా పున:ప్రారంభం చేశామని తెలిపారు. వికసిత్ భారత్ 2047కు అమరావతి బలమైన పునాదిగా మారుతుందని ప్రధాని అన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వరి కొనుగోలులో
## అప్రమత్తంగా ఉండాలి

- సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- ఎస్ఎల్‌బీసీ పనులకు వేగం
- దక్షిణ తెలంగాణకు బీఆర్ఎస్ అన్యాయం... కాంగ్రెస్ తీరుపై నమ్మకం
- మంత్రి ఉత్తమ్



3లో

తెలంగాణలో యాసంగి పంట సేకరణకు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ దేశంలో అత్యధిక వరి సాగు జరిగే రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు. ఈ పంట సీజన్‌లో చివరి గింజ కొనుగోలు అయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలంటూ సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పిన ఉత్తమ్, రాష్ట్రంలోని 84 శాతం మందికి సన్న బియ్యం అందించేందుకు ప్రభుత్వం ఏటా రూ.14,000 కోట్ల మేర ఖర్చు చేస్తోందని వెల్లడించారు.

## ఏపీ క్రియేటివ్ రంగంలో సరికొత్త శకం

- క్రియేటర్ ల్యాండ్‌కు శ్రీకారం!
- ప్రభుత్వం, క్రియేటివ్‌ల్యాండ్ ఏషియా మధ్య ఒప్పందం
- యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు




2లో

## కాంగ్రెస్‌లో స్వేచ్ఛే బలం, అదే బలహీనత

- వర్గాలు, అసంతృప్తులు సహజం కానీ సమన్వయం కీలకం
- వైఎస్ఆర్ శిష్యులమన్న గర్వం, కులగణనపై విశ్వాసం
- మంత్రి దామోదర రాజనర్సింహా



3లో

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వివాదాలు, వర్గపోరు లాంటివి సహజమని, కానీ అవి పార్టీకి నష్టం కలిగించకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని అర్థం చేసుకోవాలంటే చాలాసేపు పడుతుందని, మన పార్టీ బలమే స్వేచ్ఛ, అదే బలహీనత కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర అభివృద్దే
## ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి సీతక్క సూచన మేరకే ములుగులో అభివృద్ధి పనులు
- మంత్రి పొన్నం ప్రభాకర్



3లో

రాష్ట అభివృాద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో రూ.4.80 కోట్లతో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్ కి శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. శాసన సభ లో మేం పక్కపక్కనే కూర్చుంటాం..ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా మాట్లాడాల్సి వస్తె కలిసి చర్చించేది. ములుగు జిల్లా బస్ డిపో లేదు ,బస్ డిపో కావాలని ములుగు జిల్లా కేంద్రంలో బస్ స్టేషన్ కావాలని సీతక్క అడిగారు.

## అంతా ఇంతే!




కర్రెగుట్టలో కాల్పులు కంటిన్యూ సార్

## నేటి నుంచి రైతు ముంగిట్లో
## శాస్త్రవేత్తలు



7లో

- 200 శాస్త్రవేత్తల బృందాలు, ప్రతి బృందంలో నలుగురు సభ్యులు
- 1200 గ్రామాలలో పర్యటించనున్న బృందాలు
- ఒక్కొక్క వారం, ఒక గ్రామం చొప్పున ఆరు వారాలు 6 గ్రామాలలో పర్యటించనున్న బృందం

## మహంకాళీ ఆలయంలో
## మంత్రి లోకేష్

- కంరంరాజ కొండూరు మహంకాళీ ఆలయ పునఃప్రతిష్ఠ ఉత్సవానికి హాజరైన మంత్రి లోకేశ్
- అమ్మవారికి ప్రత్యేక పూజలు... పసుపు, కుంకుమ, గాజులు సమర్పణ
- విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర ఉపాలయాల సందర్శన

వివరాలు-2లో



## మావోయిస్టులతో
## ఇక మాటల్లేవ్

- మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- ఆపరేషన్ కగార్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టీకరణ
- తుపాకీ వీడితేనే మావోలతో చర్చలు సాధ్యమన్న కేంద్రం



3లో

దేశంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ను నిలిపివేయాలంటూ కొన్ని రాజకీయ పక్షాలు, పౌర సమాజం నుంచి డిమాండ్లు వస్తున్న వేళ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ఈ ఆపరేషన్‌పై స్పందించిన తర్వాత నెలకొన్న రాజకీయ చర్చల నేపథ్యంలో బండి సంజయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## 130 అణుబాంబులతో
## రెడీగా ఉన్నాం



6లో

- ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతల వేళ పాక్ మరో బహిరంగ హెచ్చరిక..
- రష్యాలోని పాకిస్థాన్ రాయబారి ముహమ్మద్ ఖలీద్ జమాలి బెదిరింపులు
- గతవారం ఇదే తరహాలో పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసి వ్యాఖ్యలు



# మరోసారి మానవత్వాన్ని చాటుకున్న మంత్రి నాదెండ్ల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మానవతా దృుఎక్పథంతో స్పందించి, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సత్వర సహాయం అందించారు. విజయవాడ నుంచి కాకినాడ వెళుతున్న సమయంలో, ఏలూరు జిల్లా భీమడోలు మండలం ఎం. నాగులపల్లి అడ్డరోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని ఆయన గమనించారు. బాధితులకు సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న ఒక ఇన్నోవా కారు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడిపోయారు. అదే మార్గంలో తన పర్యటన నిమిత్తం వెళుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన కాన్వాయ్‌ను ఆపాలని ఆదేశించారు. క్షతగాత్రుల పరిస్థితిని చూసి చలించిన మంత్రి, తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. హుటాహుటిన 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకున్నాక, బాధితులను త్వరగా ఆసుపత్రికి తరలించేందుకు వీలుగా తన కాన్వాయ్‌లోని ప్రోటోకాల్ వాహనాన్ని అంబులెన్స్‌కు ఎస్కార్ట్‌గా పంపాలని సిబ్బందిని ఆదేశించారు. అంతటితో ఆగకుండా, ఏలూరు జిల్లా ఎస్పీకి స్వయంగా ఫోన్ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్, గాయపడిన ఇద్దరికీ మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మంత్రి సమయస్ఫూర్తితో స్పందించి చేసిన సహాయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అనంతరం మంత్రి తన పర్యటనను కొనసాగించారు. గతంలోనూ మంత్రి నాదెండ్ల ఇలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో చికిత్స అందేలా చేసి ప్రాణాలు కాపాడారు.

# మహానాడు ఏర్పాట్లపై చంద్రబాబు సమీక్ష

**● 18 నాటికి రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీలు పూర్తి చేయాలని ఆదేశం ● కడపలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు ● మిగిలిన నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ చేస్తామన్న సీఎం చంద్రబాబు ● ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేసినా వైసీపీ చౌకబారు విమర్శలు, తిప్పికొట్టండని శ్రేణులకు సూచన ● కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి రాజధాని పనుల వున:ప్రారంభ కార్యక్రమం చాలా బాగా జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సభ విజయవంతానికి కృుషి చేసిన కార్యకర్తలు, నేతలందరినీ అభినందిస్తున్నా.నని టెలికాన్ఫరెన్స్ లో వివరించారు. రాష్ట్రానికి గతంలో ప్రధాని నరేంద్రమోదీ వచ్చినప్పటికీ ఈసారి అన్నింటినీ మరిపించేలా ఈ సభ జరిగిందన్నారు. రాజధాని పనుల వున:ప్రారంభం కార్యక్రమంతో దేశం, ప్రపంచం దృుష్టి అమరావతిపై మళ్లింది. ప్రజలు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి సభకు వచ్చి వెళ్లేదాకా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. అమరావతి ఆవశ్యకతను తెలియజేసేందుకు, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రధాని చేతుల మీదుగా వున:ప్రారంభం చేశామని తెలిపారు. వికసిత్ భారత్ 2047కు అమరావతి బలమైన వునాదిగా మారుతుందని ప్రధాని అన్నారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం ఇక ఇబ్బందులు లేకుండా ముందుకెళ్తుంది. 5 కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవానికి అమరావతి ప్రతీకగా పేర్కొన్నారు. యువతకు అవకాశాలు, ఉద్యోగాలు కల్పించే విశ్వనగరంగా అమరావతి రూవుదిద్దుకుంటుంది..ఎన్నికల సమయంలో రాష్ట్రాన్ని వున:నిర్మాణం చేస్తామని ప్రధాని మోదీ, నేను, పవన్ కళ్యాణ్ చెప్పామని తెలిపారు. చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చాక గతి తప్పిన రాష్ట్రాన్ని గాడినపెట్టాం. పోలవరానికి నిధులు రాబట్టి 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నానని తెలిపారు. మూతబడే స్థితిలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి రూ.11,400 కోట్లు కేంద్రం నిధులు కేటాయించేలా చేసుకున్నాం. ఉత్తరాంధ్ర వాసుల కల అయిన రైల్వేజోన్ సాధించామని తెలిపారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నాం. బీపీసీఎల్, ఆర్సెలార్ మిట్టల్, సీమలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్స్, ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసుకుంటున్నామని, లేపాక్షి–కొప్పర్తి కారిడార్ తీసుకొస్తాం. ఇటీవల 11 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించాం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లో పార్కులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సారి మహానాడును కడపలో 27, 28, 29 తేదీల్లో నిర్వహించుకుంటున్నాం. మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీ పూర్తి చేస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయని వివరించారు. సభ్యత్వం తీసుకున్న వారికి కార్డులు కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. కార్యకర్తల, ప్రజల అభిప్రాయాల మేరకు నాయకులు పని చేయాలని కోరారు.

## నాలుగేళ్లుగా సాగుతున్న బందరు పోర్టు, హార్బర్ పనులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బందరు పోర్టు, హార్బర్ నిర్మాణ పనులు వేగంగా సాగడంలేదు. ఏపీలో కొత్తగా ఇతర ప్రాంతాల్లో ప్రారంభమైన పోర్టు, హార్బర్ల పనులు వేగంగా జరుగుతుంటే, ఇక్కడి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పనులు పొందిన నిర్మాణ సంస్థలు ప్రభుత్వం నుంచి రెండుసార్లు గడువు కాలాన్ని పొడగింవునకు అనుమతి పొందాయి. అయితే ఆ తేదీల్లోనూ పనులు పూర్తికావని స్థానికులు చెబుతున్నారు. ఈ రెండు నిర్మాణాలు పూర్తి అయితే బందరు పరిస్థితి మారుతుందని అక్కడి ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే వారి ఆశలకు భిన్నంగా అక్కడ పనులు జరుగుతున్నాయి. ఇది ఇప్పటి నుంచి కాదని, ప్రతీ ఎన్నికలకు బందరు ఓడరేవు, హార్బర్ల నిర్మాణాలు రాజకీయ నాయకులకు హామీలుగా మిగులుతున్నాయే కానీ పనులు పూర్తి కావడం లేదంటున్నారు. మచిలీపట్నంకు చెందిన మంత్రి కొల్లు రవీంద్ర మత్స్యకార సామాజికవర్గానికి చెందిన వారేనని, ఆయన మత్స్యకారుల అభ్యున్నతికి దోహదపడే ఈ రెండింటిని పూర్తి చేయడానికి గట్టిగా పని చేస్తారని అక్కడి ప్రజలు భావించారు. అయితే మంత్రికి కేటాయించిన శాఖల బాధ్యతలను పూర్తి చేయడానికే ఆయనకు సమయం ఉండటం లేదని, అందువల్లనే పోర్టు నిర్మాణ పనులపై పెద్దగా సమ యాన్ని కేటాయించ లేకపోతున్నారని అధికారులు చెబుతు న్నారు. మొత్తం మీద బందరు దిశ మారడానికి అవకాశం ఉన్న ఈ రెండు ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు లేకపోలేదు. కృుష్ణా జిల్లాలో కీలక అభివృుద్ధి ప్రాజెక్టులైన బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని కాంట్రాక్టు సంస్థలు తీవ్ర జాప్యం చేస్తున్నాయి. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా, ఆచరణలో నత్తనడకన సాగుతున్నాయి. 49 నెలల్లో ఒప్పంద గడువును రెండుసార్లు పెంచినా ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు 69 శాతం మాత్రమే పూర్తయ్యాయి.

## మహంకాళీ దేవస్థానం పున:ప్రతిష్ట మహెూత్సవంలో మంత్రి లోకేష్

### ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు, స్థానిక నాయకులు

దుగ్గిరాలః మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం కంఠంరాజ కొండూరు గ్రామంలో నిర్వహించిన శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానం వున:ప్రతిష్ట మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు అధికారులు, స్థానిక నాయకులు మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ వున:ప్రతిష్టను వురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక సారె, పసువు, కుంకుమ, గాజులు సమర్పించారు. అనంతరం ప్రత్యేక వూజలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ రాకను వురస్కరించుకుని అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ఆలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉపాలయాలను సందర్శించి ప్రత్యేక వూజలు నిర్వహించారు. మంత్రి లోకేష్ రాకను వురస్కరించుకుని స్థానిక ప్రజానీకం పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షురాలు కేసమనేని అనిత తదితరులు పాల్గొన్నారు.

**మార్గమధ్యలో బకింగ్ హాం కాలువను పరిశీలించిన మంత్రి లోకేష్**

శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానం వున:ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ముగించుకుని మంగళగిరికి పయనమైన మంత్రి లోకేష్ మార్గమధ్యలో కాజ–చినవడ్లవూడి మధ్యలో గల బకింగ్ హాం కాలువను పరిశీలించారు. కాలువలో పెద్దఎత్తున గుర్రవు డెక్క వూడుకుపోవడాన్ని గమనించారు. వర్షాకాలంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా గుర్రవు డెక్కను తొలగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.



# 50 శాతం రాయితీపై పశువుల దాణా



**● తెల్లరేషన్ కార్డులున్న రైతులు అర్హులు ● అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన ● సమీకృత దాణా కిలో రూ.11.10లకే**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని పశుపోషకులకు 50 శాతం రాయితీపై సమీకృుత దాణా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కిలో రూ.22.11కు కొని రైతు సేవాకేంద్రాలు, పశు వైద్యశాలల ద్వారా రూ.11.10కే పంపిణీ చేయనుంది. 20 శాతం ప్రొటీన్ కలిగిన ఈ దాణాను తొలిసారి అందిస్తోంది. తెల్లరేషన్ కార్డు కలిగిన పశుపోషకులు ఈ లబ్ధి పొందేందుకు అర్హులు. ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకుగానూ విడతల వారీగా 450 కిలోల దాణాను రాయితీపై పంపిణీ చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 21 లక్షల మంది పశుపోషకులకు లబ్ధి కలిగించేలా రూ.69 కోట్ల వ్యయంతో 31,067 టన్నుల దాణా పంపిణీకి పశు సంవర్ధక శాఖ చర్యలు చేపట్టింది. 50 కిలోల పరిమాణం కలిగిన దాణా సంచిని రూ.1,100కు కొని.. రూ.555కే పశుపోషకు లకు అందజేస్తారు. ఈ రాయితీ వల్ల ఆర్థికంగా అదనపు భారం పడుతున్నప్ప టికీ వేసవిలో పశుగ్రాసం కొరతను అధిగమించి, నిలకడగా పాడి ఉత్పత్తులు పొందేందుకు, పశువుల విక్రయాలను నిలువరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశు సంవర్ధక శాఖ సంచాలకుడు టి. దామోదర్నాయుడు కోరారు.

# ఆదివారం ఉదయం భారీ వర్షం



**● పల్లపు ప్రాంతాలు జలమయం ● విద్యుత్ సరఫరాకు అంతరాయం ● మామిడి రైతుకు నష్టం ● అప్రమత్తమైన ప్రభుత్వం ● సంట పష్టం వివరాల సేకరణకు ఆదేశాలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆదివారం ఉధయం ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఉరు ములు మెరువులు, ఈదురు గాలులతో కురిసిన వర్షంతో ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. నిలిచిన వర్షం నీటితో ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వేగంగా వచ్చిన గాలి దుమారంతో చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. వర్షం కారణంగా నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పరీక్ష సమయానికి ఒక గంట ముందుగా వర్షం కురవడంతో అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లడానికి తీవ్ర వ్యయ ప్రయాసలకు గురయ్యారు. ఆటోలు, వాలా నిర్వాహకులు అభ్యర్థుల నుంచి అధిక మొత్తంలో ఛార్జీలు వసూలు చేశారు. దాదావు గంటకుపైగానే వర్షం కురవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**మామిడి రైతుకు నష్టం :**

వర్షంతోపాటు ఈదురుగాలులు వీచడంతో మామిడి రైతుకు తీవ్ర నష్టం జరిగింది. అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా నూజివీడు ప్రాంతంలో మామిడి కాయలు రాలిపోయాయి. ఈ ఏడాది కావు తక్కువగా ఉండటంతో రైతుకు పెద్దగా గిట్టుబాటు కావడం లేదు. దీనికితోడు ఆదివారం ఉదయం కురిసిన వర్షం, వీచిన ఈదురుగాలులకు మామిడి కాయలు పెద్ద మొత్తంలో రాలిపోయాయి.

**రైతుల్ని, అధికారులను అప్రమత్తం చేసిన ప్రభుత్వం**

రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అకాల వర్షాల దృుష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. మామిడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మామిడి కాయ ఏ మేరకు రాలిందీ వివరాలు సేకరించాలని సూచించారు.

**పంట నష్టం వివరాలు సేకరించాలి– మంత్రి కొలుసు పార్ధసారధి**

అకాల వర్షం కారణంగా మామిడి పంటకు జరిగిన నష్టం పూర్తి వివరాలు తెలియజేయాలని అధికారులకు మంత్రి పార్ధసారధి ఆదేశించారు. జిల్లా ,మండల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్,అగ్రికల్చర్, ఇరిగేషన్,పంచాయతీరాజ్, ఆర్‌బి, అధికారులందరూ సమన్వయంతో పని చేసి నష్టనివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఆంధ్రప్రదేశ్ క్రియేటివ్ రంగంలో సరికొత్త శకం

**● క్రియేటర్ ల్యాండ్‌కు శ్రీకారం! ● ప్రభుత్వం, క్రియేటివ్‌ల్యాండ్ ఏషియా మధ్య ఒప్పందం ● యువతకు ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధికి ఊతం ● వినోద రంగంలో విప్లవాత్మక మార్పులు ● ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ ఏర్పాటు ● క్రియేటివ్‌ల్యాండ్ ఏషియాతో ఏపీ ప్రభుత్వం ఎంవోయు ● పెరగనున్న ఉపాధి అవకాశాలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రియేటివ్ మరియు వినోద రంగంలో ఒక విప్లవాత్మక ముందడుగు వేసింది. రాష్ట్రంలో మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని అభివృుద్ధి చేయడానికి ప్రముఖ సంస్థ క్రియేటివ్‌ల్యాండ్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్‌తో ప్రభుత్వం అవగాహన ఒప్పందం () కుదుర్చుకుంది. 2025 మే 1న అమరావతిలో జరిగిన ఈ చారిత్రాత్మక ఒప్పందంపై ఇరు పక్షాల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సృుజనాత్మక ఆర్థిక వ్యవస్థ, పర్యాటకం, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పన మరియు డిజిటల్ ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. క్రియేటర్ ల్యాండ్ పేరుతో రూవుదిద్దుకోనున్న ఈ నగరం సినిమా, గేమింగ్, ప్రకటనలు, వర్చువల్ ప్రొడక్షన్ మరియు టెక్నాలజీ ఆధారిత కథ చెప్పడం వంటి అత్యాధునిక సౌకర్యాలకు నిలయంగా ఉంటుంది.

అత్యాధునిక వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్: ప్రపంచ స్థాయి –ఆధారిత రియల్–టైమ్ రెండరింగ్ టెక్నాలజీ మరియు వాల్యూమెట్రిక్ క్యాప్చర్ సిస్టమ్‌లతో కూడిన స్టూడియో ఏర్పాటు..ఇమ్మర్సివ్ ఎంటర్‌టైన్‌మెంట్ జోన్‌లు: , , అనుభవాలతో కూడిన థీమ్ పార్కులు, ప్రత్యేక గేమింగ్ జోన్‌లు మరియు ఎస్పోర్ట్స్ అరేనాలు, గ్లోబల్ సినిమా కో–ప్రొడక్షన్ హబ్: అంతర్జాతీయ చలనచిత్ర మరియు డిజిటల్ కంటెంట్ సహకారానికి వేదిక,క్రియేటర్ ల్యాండ్ అకాడమీ: గేమింగ్, యానిమేషన్ మరియు వర్చువల్ ప్రొడక్షన్ వంటి రంగాలలో యువతకు ప్రత్యేక శిక్షణ..

**ఉద్యోగ కల్పన: స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు.**

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు స్పందిస్తూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ రాష్ట్రంలోని క్రియేటివ్ రంగానికి ఒక గేమ్–ఛేంజర్‌గా నిలుస్తుంది. ఇది యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందించడమే కాకుండా, భారీ సంఖ్యలో ఉద్యోగాలను కూడా సృుష్టిస్తుంది. క్రియేటివ్‌ల్యాండ్ ఏషియాతో కలిసి ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేస్తాం అని పేర్కొన్నారు. క్రియేటివ్‌ల్యాండ్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సజన్ వాసుదేవ్ కురుప్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగస్వాములు కావడం మాకు గర్వకారణం. క్రియేటర్ ల్యాండ్ భారతదేశంలోనే ఒక ప్రత్యేకమైన వినోద నగరంగా రూవుదిద్దుకుంటుంది. మా గ్లోబల్ నెట్‌వర్క్ మరియు అనుభవంతో ఈ ప్రాజెక్ట్‌ను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతాం అని ప్రకటించారు..ఈ ప్రాజెక్ట్ రాబోయే 24 నెలల్లో శంకుస్థాపన జరుపుకోనుంది. ఇరు పార్టీలు అన్ని అనుమతులు మరియు నిధులను సకాలంలో పొందేందుకు కృుషి చేస్తున్నాయి.




## గంగను భువికి తెచ్చిన భగీరథ మహర్షి మహనీయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భగీరథ మహర్షి జయంతి సందర్భంగా సగర కులస్తులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. గంగను భువికి తెచ్చిన ఆ మహనీయుడిని స్మరించడం, వూజించడం మనందరి కర్తవ్యమని తెలిపారు. ఏదైనా సాధించాలనే పట్టుదలకు భగీరథ ప్రయత్నం ఒక స్ఫూర్తి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తిరుమల విఐపీ బ్రేక్ ధర్శనాల్లో మార్పులు

### మార్పుల కారణంగా 7 వేల మందికి అదనంగా సర్వదర్శనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శన వేళల్లో తాజాగా చేసిన మార్పులు శనివారం అమల్లోకి వచ్చాయి. గత ప్రభుత్వం నుంచి నెలకొన్న గందరగోళాన్ని తొలగించే క్రమంలో ప్రస్తుత పాలకమండలి ప్రయోగాత్మకంగా ఈ మార్పులు చేపట్టింది. గతంలో గురు, శుక్రవారాల్లో ఉదయం 7.30 గంటల నుంచి మిగిలిన రోజుల్లో 8.30 నుంచి మొదలుపెట్టి మధ్యాహ్నం 1.30 గంటలు దాటినా వరుసగా బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి, దాతలు, ఉద్యోగుల దర్శనాలు కొనసాగేవి. దీంతో ఉదయం క్యూలైన్‌లోకి వచ్చిన సర్వదర్శనం, రూ.300 ఎస్ఈడీ భక్తులు ఇబ్బంది పడేవారు. దీంతో తితిదే పాలకమండలి పలు మార్పులు చేపట్టింది. మే ఒకటో తేదీ నుంచి నూతన వేళలు అమలు చేయాల్సి ఉన్నా గురువారం తిరుప్పావడ సేవ, శుక్రవారం అభిషేకం నేపథ్యంలో యథావిధిగా కొనసాగించారు. శనివారం మొదటి రోజు రెండు విడతలుగా బ్రేక్ విధానం అమలు చేశారు. మొదట ఉదయం 6.20 నుంచి 8.30 వరకు వీఐపీ ప్రొటోకాల్, రెఫరల్, జనరల్ బ్రేక్ దర్శనం టికెట్లు పొందిన భక్తులకు దర్శనం కల్పించారు. ఈలోగా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో వేచి ఉన్న సామాన్య భక్తులను దర్శనాలకు వదిలారు. నైవేద్య విరామం పూర్తికాగానే 10.20 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు శ్రీవాణి దర్శన టికెట్లు, దాతలు, తితిదే విశ్రాంత ఉద్యోగులకు దర్శనం కల్పించారు. గతంతో పోల్చుకుంటే 4.30 గంటల్లోపే వీఐపీ బ్రేక్ ముగించినట్లయింది. మధ్యలో సర్వదర్శనాలు అనుమతించడంతో సామాన్య భక్తులకు 1.45 గంటల పాటు సమయం కలిసి వచ్చినట్లయింది. దీంతో అదనంగా ఏడు వేల మంది భక్తులకు సర్వదర్శనం లభించింది. వేళల మార్పుపై మరో రెండు, మూడు రోజులు పరిశీలించి తర్వాత కొనసాగించనున్నారు.

## వర్షాలపై కలెక్టర్లకు హోమ్‌మంత్రి ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇవాళ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తో ఫోన్ లో మాట్లాడిన హోంమంత్రి అనిత.. వర్షాలపై సమాచారం తీసుకున్నారు. అలాగే తాజా పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం వివిధ జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలను హోంమంత్రి అనిత అప్రమత్తం చేశారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. వర్షాల నేపథ్యంలో అవసరమైన మేరకు సహాయక చర్యలు అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్లు, ఎస్పీలను హోంమంత్రి అనిత ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మంత్రి అనిత ఆదేశాలు ఇచ్చారు. తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఎక్కడా ఆటంకం లేకుండా చూడాలని కూడా మంత్రి వారిని కోరారు. దీంతో కలెక్టర్లు, ఎస్పీలు స్థానికంగా ఉన్న సిబ్బందిని అలర్ట్ చేస్తూ వర్షాల ప్రభావాన్ని అంచనా వేస్తున్నారు. మరోవైవు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అకాల వర్షాల దృుష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులతో ఫోన్ లో మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు.. వారికి కీలక సూచనలు చేశారు. మామిడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## తిరుపతి శ్రీ సిటీకి మరో అంతర్జాతీయ సంస్థ

**● రూ.5 వేల కోట్లు పెట్టుబడితో వస్తున్న ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ● ఇండియాలో ఆ సంస్థకు మూడో ప్లాంట్ ● ప్రభుత్వం నుంచి ఇతోధిక ప్రోత్సాహం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీలో మరో అంతర్జాతీయ ఎలక్ట్రానిక్స్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ రూ. 5000 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. ఈ పెట్టుబడిలో తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో ఎల్‌జీ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఎల్‌జీ ప్లాంట్ కోసం మే 8వ తేదీన శంకుస్థాపన చేయనున్నట్లు శ్రీసిటీ వర్గాలు చెవ్తున్నాయి. మరోవైవు ఎల్‌జీ ప్లాంట్ కోసం ఏపీ ప్రభుత్వం కూడా పలు ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు తెలిసింది. శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏపీకి ఎల్‌జీ పరిశ్రమను తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా కృుషి చేసినట్లు చెవ్పుకొచ్చారు. ఎల్‌జీ కంపెనీకి ప్రస్తుతం దేశంలో రెండే తయారీ ప్లాంట్లు ఉన్నాయి. ఒకటి వుణెలో, మరొకటి నోయిడాలో ఉంది. ఇక మూడో తయారీ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ఎల్‌జీ కంపెనీ భావిస్తున్నట్లు సమాచారం. మూడో ప్లాంట్‌ను దక్షిణ భారతదేశంలో ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఏపీలోని శ్రీసిటీని ఎంపిక చేసుకున్నట్లు సమాచారం. శ్రీసిటీలో ఏర్పాటయ్యే ఎల్‌జీ తయారీ ప్లాంట్‌లో రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, టీవీలు, కంప్రెషర్లు వంటి కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారు చేయనున్నారు. ప్లాంట్ ఏర్పాటైన రెండు నుంచి మూడేళ్ల తర్వాత వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు సమాచారం. ఎల్‌జీ పరిశ్రమ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పలు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిసింది. 20 ఏళ్ల పాటు నీటి సరఫరాలో వందశాతం రాయితీ, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల నుంచి మినహాయింవు ఇస్తున్నట్లు సమాచారం. శ్రీసిటీలో ఏర్పాటయ్యే ఎల్‌జీ ప్లాంట్ ద్వారా ఇటు రాయలసీమతో పాటుగా పొరుగున ఉన్న నెల్లూరు జిల్లాకు కూడా ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రాంతంలో పారిశ్రామికవృుద్ధితో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెవ్తున్నారు. ఇక శ్రీసిటీని 2008లో ప్రారంభించారు. నాలుగు పోర్టులు, రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలకు శ్రీసిటీ అనుసంధానమైంది. దీంతో లాజిస్టిక్ హబ్‌గా శ్రీసిటీ రూవుదిద్దుకుంటోంది.



## భారత్ మాపై యుద్ధానికి వస్తే నేను ఇంగ్లండ్ వెళ్లిపోతా : పాక్ ఎంపీ

పహల్గామ్ ఉగ్రదాడి ఘటనతో భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ, పాకిస్తాన్‌కు చెందిన ఓ పార్లమెంట్ సభ్యుడు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. భారత్‌తో యుద్ధం వస్తే తాను తుపాకీ పట్టుకుని సరిహద్దుకు వెళ్లను, బదులుగా ఇంగ్లండ్ వెళ్లిపోతానంటూ ఆయన చేసిన వ్యాఖ్యల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఇటీవల పహల్గామ్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందని భారత్ భావిస్తోంది. ప్రతీకారంగా ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం సహా పలు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ నేతలు కొందరు యుద్ధ సంకేతాలు ఇస్తుండగా, ఎంపీ షేర్ అఫ్జల్ ఖాన్ మార్వాత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఓ ఇంటర్వ్యూలో విలేకరి.. ఒకవేళ భారత్‌తో యుద్ధం వస్తే మీరు తుపాకీ తీసుకుని సరిహద్దుకు వెళతారా? అని ప్రశ్నించారు. దీనికి మార్వాత్ స్పందిస్తూ, యుద్ధం మొదలైతే నేను ఇంగ్లండ్‌కు వెళతాను అని సూటిగా సమాధానమిచ్చారు. అనంతరం, ఉద్రిక్తతలు తగ్గించడానికి భారత ప్రధాని మోదీ వెనక్కి తగ్గుతారని మీరు భావిస్తున్నారా? అని విలేకరి అడగ్గా, మార్వాత్ మరింత వ్యంగ్యంగా బదులిచ్చారు. నేను చెబితే వినడానికి మోదీ ఏమైనా నా అత్త కొడుకా? అంటూ వ్యాఖ్యానించారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. పాకిస్తానీ రాజకీయ నాయకులకే వారి సైన్యంపై నమ్మకం లేదని కొందరు, ఇలాంటి నేతలుంటే దేశం పరిస్థితి ఏంటని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. షేర్ అఫ్జల్ ఖాన్ మార్వాత్... మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ స్థాపించిన పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీకి చెందినవారే. అయితే, పార్టీ నాయకత్వంపై, విధానాలపై పలుమార్లు బహిరంగంగా విమర్శలు చేయడంతో ఇటీవల ఇమ్రాన్ ఖాన్ ఆదేశాల మేరకు ఆయన్ను పార్టీ నుంచి తొలగించినట్లు సమాచారం.

# వరి కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలి

**• సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఎస్ఎల్‌బీసీ పనులకు వేగం • దక్షిణ తెలంగాణకు బీఆర్ఎస్ అన్యాయం... కాంగ్రెస్ తీరుపై నమ్మకం • మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో యాసంగి పంట సేకరణకు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ దేశంలో అత్యధిక వరి సాగు జరిగే రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు. ఈ పంట సీజన్‌లో చివరి గింజ కొనుగోలు అయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలంటూ సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పిన ఉత్తమ్, రాష్ట్రంలోని 84 శాతం మందికి సన్న బియ్యం అందించేందుకు ప్రభుత్వం ఏటా రూ.14,000 కోట్ల మేర ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. భవిష్యత్ సాగు అవసరాల దృ్వాఎష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నీటి వనరుల పరిరక్షణ, పునరుద్ధరణపై దృ్వాఎష్టిసారించిందని మంత్రి తెలిపారు. బచావత్ ట్రిబ్యునల్ తెలంగాణకు కేటాయించిన 811 టీఎంసీల నీటిని బీఆర్ఎస్ ప్రభుత్వం అంగీకరించిందని ఆరోపించారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే తెలంగాణ హక్కు కోసం బ్రిజేష్ ట్రిబ్యునల్ ఎదుట వాదనలు వినిపించినట్లు చెప్పారు. నాగార్జున సాగర్‌లో పూడిక తొలగింపు పనులు ప్రారంభించామన్నారు. దీనితోపాటు, కాలువల పరిరక్షణకు లస్కర్ల నియామకాలు చేస్తున్నామని, నిర్జీవంగా మారిన ఇరిగేషన్ శాఖను కొత్త నియామకాల ద్వారా బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

# కాంగ్రెస్‌లో స్వేచ్ఛే బలం, అదే బలహీనత

**• వర్గాలు, అసంతృప్తులు సహజం కానీ సమన్వయం కీలకం • వైఎస్ఆర్ శిష్యులమన్న గర్వం, కులగణనపై విశ్వాసం • మంత్రి దామోదర రాజనర్సింహా**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వివాదాలు, వర్గపోరు లాంటివి సహజమని, కానీ అవి పార్టీకి నష్టం కలిగించకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని అర్థం చేసుకోవాలంటే చాలాసేవు పడుతుందని, మన పార్టీ బలమే స్వేచ్ఛ, అదే బలహీనత కూడా అని ఆయన వ్యాఖ్యానించారు. నారాయణఖేడ్‌లో సంభవించిన గందరగోళ పరిస్థితులపై స్పందించిన దామోదర్ రాజనర్సింహ, అక్కడ ఎంపీ సురేష్, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ఉన్నా కూడా వివాదం చోటు చేసుకోవడం బాధ కలిగించిందని అన్నారు. ఇలాంటి గొడవలపై బాధ్యత తీసుకోవాల్సిన అవసరం మాకు ఉందని, మిగతా ప్రాంతాల్లో కూడా ఇటువంటి పరిస్థతులు జరిగితే, వాటిని సద్దుమణిగేలా చూస్తామని ఆయన తెలిపారు. పార్టీలో వర్గాలు, అసంతృ్వాఎప్తులు ఉండటం సాధారణమేనని వ్యాఖ్యానించిన ఆయన, సమన్వయం అనేది అత్యంత కీలకమని, రాజకీయాల్లో బేధాలు ఉండొచ్చు, కానీ అవి పార్టీకి హానికరంగా మారకూడదు అని హితవు పలికారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ తీసుకున్న కుల గణన నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అదేవిధంగా, మేమందరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి శిష్యులమని, ఆయన్ని ప్రతి రోజు గుర్తు చేసుకుంటామని ఆయన భావోద్వేగంగా తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**• మంత్రి సీతక్క సూచన మేరకే ములుగులో అభివృద్ధి పనులు**
**• మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట అభివృ్వాఎద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో రూ.4.80 కోట్లతో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్ కి శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. శాసన సభ లో మేం పక్కపక్కనే కూర్చుంటాం..ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా మాట్లాడాల్సి వస్తే కలిసి చర్చించేది. ములుగు జిల్లా బస్ డిపో లేదు ,బస్ డిపో కావాలని ములుగు జిల్లా కేంద్రంలో బస్ స్టేషన్ కావాలని సీతక్క అడిగారు. దాదావు 5 కోట్లతో పైన 4 షావులు ,కింద 7 షావులతో 4 వేల చదరవు అడుగులతో గ్రీనరీ ,తాగు నీటి వసతితో అధునాతనంగా బస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నాం. మంగపేట లో 50 లక్షల రూపాయలతో బస్ స్టేషన్ నిర్మాణం జరుగుతుంది. గట్టమ్మ ఆలయం వద్ద ట్రైబల్ యూనివర్సిటీ ఉంది,మెడికల్ కాలేజీ ఉంది ,జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఉంది. అక్కడ బస్ స్టేషన్ ఉంటే బాగుంటుందని చెప్పారు. సీతక్క సూచన మేరకు జిల్లా కలెక్టర్ ఎకరా స్థలం ఇస్తామన్నారు.. ఈడి ప్రతిపాదనలు పంపాలి 40-50 లక్షలతో అక్కడ బస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం. ఈ సమ్మక్క సారక్క జాతర లక్షల మంది వస్తారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణా వ్యవస్థ మెరుగుపరుస్తున్నాం. రవాణా శాఖ మంత్రి గా ప్రతి శాసన సభ్యులు బస్సులు కావాలని అడుగుతున్నారు
దేశంలో మొదటిసారిగా ఎక్కడ లేని విధంగా మహిళా సంఘాలతో 600 బస్సులు కొనుగోలు చేశాం. మహిళలు ఆర్టీసీ ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఆరు వేల కోట్లు ఆదా చేసుకున్నారు. 7 కోట్ల రూపాయలు తో 5ఎకరాల స్థానంలో ఏటూరు నాగారం లో బస్ డిపో ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పుడు నిర్మిస్తున్న బస్ స్టేషన్ 32 గుంటలు గా ఉంది అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఆర్టీసీ బస్ స్టేషన్ కు టెండర్ అయింది ఆరు నెలలో పూర్తి చేస్తాం. తెలంగాణ ఉద్యమకారుడిగా తెలంగాణ సాధన లో కీలకపాత్ర పోషించా అని పేర్కొన్నారు. 15 వ లోకసభ లో తెలంగాణ సాధించడానికి నా వంతు పాత్ర పోషించ. బడుగు బలహీన వర్గాల బిడ్డగా రాహుల్ గాంధీ గారు జిత్నా అబాది ఉత్నా ఇసెదరి అని చెప్పినట్టు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సహచర మంత్రులు దేశానికి రోల్ మోడల్ గా కుల గణన సర్వే చేశాం. కిషన్ రెడ్డి కి తెలువదు.. జన గణన రాష్ట్ర ప్రభుత్వం చేయదు..మేము కుల గణన చేశాం. మేము చేసిన కుల సర్వే దేశానికి రోల్ మోడల్. కుల గణన వ్యతిరేకించి ఇబ్బందులు వస్తాయని సుప్రీం కోర్టు కి అఫిడవిట్ ఇచ్చి తెలంగాణ ను ఆదర్శంగా తీసుకొని కేంద్రం కుల గణన చేస్తామని చెప్పగానే కుడితిలో పడ్డ ఎలక లాగా మారారు. రాహుల్ గాంధీ డిమాండ్ నెరవేరుతుంది. తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేసింది. రైతులకు 2 లక్షల రుణమాఫీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న బియ్యం,ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం ,సన్న వడ్లకు 500 బోనస్ ,60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రభుత్వం బాధ్యతాయుతంగా ప్రజా సమస్యలు తీరుస్తుంది. ఎక్కడికి వెళ్లినా సీతక్క ములుగు అభివృ్వాఎద్ధి గురించి మాట్లాడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఆపరేషన్ 'కగార్' ఆగదు... మావోయిస్టులతో మాటల్లేవ్



**• మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**
**• ఆపరేషన్ కగార్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టీకరణ**
**• తుపాకీ వీడితేనే మావోలతో చర్చలు సాధ్యమని తేల్చిచెప్పిన కేంద్రం**

తెలంగాణ బ్యూరోప్రతినిధి : దేశంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ను నిలిపివేయాలంటూ కొన్ని రాజకీయ పక్షాలు, పౌర సమాజం నుంచి డిమాండ్లు వస్తున్న వేళ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ఈ ఆపరేషన్‌పై స్పందించిన తర్వాత నెలకొన్న రాజకీయ చర్చల నేపథ్యంలో బండి సంజయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్, ఆపరేషన్ కగార్ మరియు మావోయిస్టులతో చర్చల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నవాళ్లతో చర్చలు ఉండవు. వారితో మాటలు లేవు... మాట్లాడుకోవడాలు లేవు అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మావోయిస్టులను చట్టవిరుద్ధ సంస్థగా ప్రకటించిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. నక్సల్స్ హింసాత్మక చర్యల వల్ల ఎంతో మంది రాజకీయ నాయకులు, అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎన్నో పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మావోయిస్టులు తీరని శోకాన్ని మిగిల్చారు అని ఆయన తెలిపారు. ఆయుధాలు వీడితే తప్ప మావోయిస్టులతో చర్చలు జరపబోమని ఆయన తేల్చిచెప్పారు. కొన్ని రాజకీయ పక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీ పడుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తోందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేంద్రానికి లేఖ రాయనున్నారన్న వార్తల నేపథ్యంలో, బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. మావోయిస్టుల విషయంలో కేంద్రం కఠినంగానే వ్యవహరిస్తుందని, చర్చలకు ఆస్కారం లేదని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కన్నుమూత

తెలంగాణ బ్యూరోప్రతినిధి : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కన్నుమూశారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న జస్టిస్ గిరిజా ప్రియదర్శిని ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. గిరిజా ప్రియదర్శిని మృ్వాఎతిపట్ల తోటి జడ్జిలు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. ఏపీలోని విశాఖపట్టణానికి చెందిన గిరిజా ప్రియదర్శిని.. 1995లో లాయర్గా ఎన్రోల్ అయ్యారు. విశాఖ జిల్లా కోర్టులో ఏడేండ్లు ప్రాక్టీస్ చేశారు. 2008లో అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఫ్యామిలీ కోర్టులో మూడేండ్లు, విజయనగరం మొదటి అదనపు జిల్లా జడ్జిగా, నంద్యాలలో అదనపు జిల్లా జడ్జిగా పనిచేశారు. 2017లో ఒంగోలు జిల్లా కోర్టు చీఫ్గా పదోన్నతి పొందారు. ఆదిలాబాద్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా చేశారు. ఆ తర్వాత కరీంనగర్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా చేశారు. హైకోర్టు జడ్జిగా బాధ్యతలు స్వీకరించే కంటే ముందు.. గిరిజా ప్రియదర్శిని.. రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా పని చేశారు.

## గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన కందమల్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృ్వాఎష్టిసారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సెల్బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ.23 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మిస్ వరల్డ్ పోటీలకు అందాల తారలు రామప్పకు రాబోతున్నారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. ములుగు జిల్లాకు పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యత ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే ఇక్కడ మోడల్ బస్టాండ్ నిర్మిస్తున్నామని అన్నారు. నిధులు ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో మరోసారి బయటపడ్డ విభేదాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఇందిరమ్మ కమిటీల మధ్య విభేదాలు చెలరేగాయి. మంత్రి దామోదర రాజనర్సింహ ముందే హస్తం పార్టీ నాయకులు గొడవకు దిగారు. ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి అన్యాయం జరుగుతుందని జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఆగం చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు. వెంటనే కల్పించుకుని అలా ఏమీ ఉండదు.. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకి న్యాయం చేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చెప్పారు. ఇక, ఇందిరమ్మ కమిటీలో పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పెత్తనం ఏంటని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. ఆయన బీఆర్ఎస్ నాయకులకే న్యాయం చేసి నిఖార్సైనా కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. దీంతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి పటాన్ చెరు కాంగ్రెస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. రంగ ప్రవేశం చేసిన పోలీసులు గొడవను సద్దుమణిగేలా చేశారు

## విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా స్టూడెంట్ల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. డిగ్రీ స్టూడెంట్లకు ఇంకా ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. బడా కాంట్రాక్టర్లకు వేలకోట్లు దోచిపెట్టారని.. కానీ స్టూడెంట్లకు మాత్రం ఫీజు రీయంబర్స్ మెంట్ ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. డిగ్రీ స్టూడెంట్లకు రూ.800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా 6 లక్షల మంది స్టూడెంట్ల జీవితాలను అగమ్య గోచరంగా మార్చేసిందన్నారు. డిగ్రీ ఎగ్జామ్స్ టైమ్ కు నిర్వహించకపోవడంతో.. ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ లా సెట్, పీజీసెట్, ఇతర సెట్ ఎగ్జామ్స్ రాయలేకపోతున్నారు. ఏప్రిల్ లోనే ఎగ్జామ్స్ నిర్వహించాల్సి ఉన్నా.. ఇప్పటి వరకు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల స్టూడెంట్లు, యాజమాన్యాలు తీవ్రమైన నిరసన తెలువుతున్నా ఎందుకు ప్రభుత్వం స్పందించట్లేదు. బీఆర్ ఎస్ హయాంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా రీయంబర్స్ మెంట్ ఆపలేదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే స్టూడెంట్లను ఇబ్బందుల్లో పడేసింది. డిగ్రీ అడ్మిషన్లు నిలిపేసి కాలేజీలకు తాళం వేసే పరిస్థితి తీసుకొచ్చింది. 17 నెలల్లో 17 పైసలు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోంది. ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నా.. స్టూడెంట్ల జీవితాలకు అతీగతీ లేకుండా పోతోంది. మొన్న అసెంబ్లీలో ఫీజు రీయంబర్స్ మెంట్లు త్వరలోనే ఇస్తామని రేవంత్ ప్రకటించినా.. ఇప్పటికీ అమలు కావట్లేదు. పాలన చేతకాక విద్యార్థులతో ఆడుకుంటే ఊరుకునేది లేదు అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగళ్ల వానలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో వడగండ్ల వానలు, మరికొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంటుందని తెలిపింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వడగండ్ల వానలు కురుస్తాయని పేర్కొంది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరువులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచే అవకాశం ఉందని పేర్కొంది. దాంతో ఆయా జిల్లాలకు హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్టని జారీ చేసింది. అలాగే, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయంటూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలో ఉరుములు, మెరువులు వానలు కురుస్తాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్టని జారీ చేసింది.

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
CHALLAPALLI
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
05.08.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, Door No: 11-175,
Besides Maseed, Bandar Road,
Challapalli, Krishna District,
Andhra Pradesh State, Pin - 521126.
Phone No - 09188904200, 08138911018.
Email id - mgcha1994@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

# బిజినెస్

## సికింద్రాబాద్‌లో నిసారా కొత్త అలోన్ స్టోర్




హైదరాబాద్: భారతదేశంలోని ప్రీమియం సువాసన విభాగంలో ప్రముఖ పేరున్న నిసారా, సికింద్రాబాద్‌లో తన తాజా స్టాండ్‌అలోన్ స్టోర్‌ను ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది కొత్త అవుట్‌లెట్‌ను ఉన్నతమైన రిటైల్ అనుభవాన్ని అందించడానికి జాగ్రత్తగా రూపొందించారు, సువాసన ఔత్సాహికులు బ్రాండ్ యొక్క విభిన్న శ్రేణి ఆలోచనాత్మకంగా క్యూరేటెడ్ పెర్ఫ్యూమ్‌లతో నిమగ్నమవ్వడానికి వీలు కల్పిస్తుంది. నాణ్యత, సరసమైన ధర మరియు చేతిపనులపై ప్రాధాన్యతనిస్తూ, నేటి వివేకవంతమైన వినియోగదారునితో ప్రతిధ్వనించే దీర్ఘకాలిక, చర్మ-స్నేహపూర్వక మరియు క్రూరత్వం లేని సువాసనలను అందించే దాని వాగ్దానంపై బ్రాండ్ నిర్మాణాన్ని కొనసాగిస్తోంది.

ఈ ఆవిష్కరణ సందర్భంగా నిసారా సిఈఓ %డ% సహ వ్యవస్థాపకుడు తర్విందర్ పాల్ మాట్లాడుతూ, "ప్రతి కొత్త స్టోర్‌తో, భారతీయ వినియోగదారులకు లగ్జరీ సువాసనలను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే మా దృష్టికి దగ్గరగా వెళ్తున్నాము. మా సికింద్రాబాద్ అవుట్‌లెట్ ఈ తత్వానికి ప్రతిబింబం, ప్రజలు మా పరిమళాలను దగ్గరగా అనుభవించగలిగే ఆలోచనాత్మకంగా రూపొందించిన స్థలం. స్వదేశీ బ్రాండ్‌గా, నాణ్యత మరియు ప్రామాణికతలో పాతుకుపోయిన ప్రపంచ స్థాయి సువాసనలను అందించడంలో మేము గర్విస్తున్నాము. ఈ శక్తివంతమైన పొరుగు ప్రాంతం నుండి కస్టమర్‌లను స్వాగతించడానికి మేము సంతోషిస్తున్నాము మరియు భారతదేశం అంతటా మా పరిధిని విస్తరించడానికి ఎదురుచూస్తున్నాము." అని అన్నారు.

## తిరుపతిలో వేదాంత లెర్నింగ్ సెంటర్ ఏర్పాటు




తిరుపతి : వేదాంతు సిద్ధాంతం ఒక్కటే.. ప్రతీ విద్యార్థి ఉత్తమ ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాన్ని పొందాలి. అదే నమ్మకంతో ఇప్పుడు దేశంలోని ప్రముఖ విద్యా వేదిక అయిన వేదాంతు, మే 4, 2025న తిరుపతిలోని న్యూ మారుతి నగర్లో సరికొత్త లెర్నింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తుంది. తాజా వేదాంతు లెర్నింగ్ సెంటర్ ని ప్రారంభించడం ద్వారా అధిక-నాణ్యత గల విద్యను మరింత సరసమైనదిగా మరియు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యం వైపు ముఖ్యమైన అడుగు వేస్తున్నట్లు అయ్యింది.

వేదాంతు సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ వంశీ కృష్ణ మాట్లాడుతూ "తిరుపతికి తిరిగి రావడంతో నా జీవితం మళ్లీ పూర్తి వృత్తంలోకి వచ్చినట్లు అనిపిస్తుంది" అని అన్నారు వంశీ కృష్ణ. "ఇక్కడే నా ప్రయాణం ప్రారంభమైంది, ఇవాళ, విద్యార్థులలో సామర్థ్యాన్ని అన్లాక్ చేయడానికి రూపొందించిన నమూనాను తిరిగి తీసుకురావడానికి నేను గర్వపడుతున్నాను. మా అభ్యాస కేంద్రాలు తరగతి గదుల కంటే ఎక్కువ - అవి కలల కోసం లాంచ్ప్యాడ్లు." అని అన్నారు ఆయన.

## ఖమ్మంలో తలసేమియాపై ప్రత్యేక అవగాహన




ఖమ్మం : ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా, తలసేమియా %డ% సికిల్ సెల్ సొసైటీ ఖమ్మంలో అవగాహన మరియు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 15 మంది పిల్లలకు వారి ధైర్యం మరియు విజయాలకు గుర్తింపుగా ఎక్సలెన్సీ అవార్డులు అందజేశారు. అలాగే, స్వచ్ఛంద రక్తదాన శిబిరాల సమన్వయ కర్తలం దరినీ వారి అంకితభావ సేవలను గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా రోగులు, వారి కుటుంబ సభ్యులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ రఘురామ రెడ్డి మాట్లాడుతూ... "తలసేమియా బాధితులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ వ్యాధిపై అవగాహన పెంచడం మరియు నిర్మూలన కోసం మేము కృషి చేస్తాము. ఈ సమస్యను పార్లమెంటులో కూడా లేవనెత్తుతాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వద్ద ఈ సమస్యను తప్పకుండా చర్చిస్తాం" అని ఎంపీ తలసేమియా బాధితులకు మద్దతును తెలియజేశారు. టీఎస్ సీఎస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి రత్నవలి కొట్టపల్లి ఆధ్వర్యంలో, తలసేమియా %డ% సికిల్ సెల్ సొసైటీ సిబ్బంది ప్రత్యేక సన్మానాలు చేశారు. దీంతో పాటు తలసేమియాతో బాధ పడుతున్న పిల్లలతో సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటలు మరియు ఆసక్తికరమైన కార్యక్రమాలను నిర్వహించారు. ఇవి తలసేమియా బాధిత కుటుంబాలకు సంతోషాన్ని నింపాయి.

శ్రీమతి రత్నవలి మాట్లాడుతూ.. "తలసేమియా సికిల్ సెల్ సొసైటీ నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వ్యక్తులు, సంస్థలకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, ఖమ్మం మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిబద్ధతకు తలసేమియా సికిల్ సెల్ సొసైటీ హృదయపూర్వక ప్రశంసలు తెలియజేస్తోంది. ఈ కార్యక్రమం మొత్తాన్ని సమన్వయం చేసి, నిర్వహించిన డాక్టర్ ప్రదీప్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఈ కార్యక్రమంలో కిరణ్ మరియు శివరతన్ గార్లు చురుగ్గా పాల్గొన్నారు.

## వోక్స్ వ్యాగన్ ఐకానిక్ గోల్ఫ్ జిటిఐ ప్రీ-బుకింగ్



ముంబై: పురాణ వోక్స్వ్యాగన్ గోల్ఫ్ జిటిఐ కోసం ప్రీ-బుకింగ్లు మే 5, 2025 నుండి ప్రారంభమవుతాయని వోక్స్వ్యాగన్ ఇండియా ప్రకటించింది. తాజా తరం గోల్ఫ్ జిటిఐ ఎంటి 8.5తో, భారతీయ ఔత్సాహికులు పరిమిత కేటాయింపు ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కార్లైన్ను మొదటిసారిగా యాక్సెస్ చేయగలరు. దాని గొప్ప మోటార్స్పోర్ట్ వారసత్వం, కాలాతీత డిజైన్ భాష మరియు ఉల్లాసకరమైన పనితీరుతో, గోల్ఫ్ జిటిఐ కేవలం కారు కంటే ఎక్కువ - ఇది డైనమిక్ డ్రైవింగ్ మరియు ఐకానిక్ అప్పీల్కు చిహ్నం. గోల్ఫ్ జిటిఐ పూర్తిగా నిర్మించబడిన యూనిట్ గా అందుబాటులో ఉంది, ఇది కస్టమర్లకు నిజమైన జిటిఐ డిఎన్ఏ ను దాని స్వచ్ఛమైన రూపంలో అనుభవించే అవకాశాన్ని అందిస్తుంది.

## ఏపీలో కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ ఎక్స్క్లూజివ్ షోరూమ్




శ్రీకాకుళం : కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ, ఆంధ్రప్రదేశ్లో తమ రెండవ ఎక్స్క్లూజివ్ షోరూమ్ను శ్రీకాకుళంలో ప్రారంభించినట్లు వెల్లడించింది. పాలకొండ రోడ్ , గాంధీ పార్క్ పక్కన ఉన్న ఈ షో రూమ్ ప్రారంభోత్సవంలో హరికృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా పాల్గొన్నారు.

ఈ ప్రారంభం గురించి హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ " ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికంగా మహోన్నత రాష్ట్రం కావటం తో పాటుగా ఆభరణాలకు పెరుగుతున్న మార్కెట్ గానూ నిలుస్తోంది. మా ప్రత్యేక షోరూమ్ను శ్రీకాకుళానికి తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉంది. అని అన్నారు.

కిస్నా డైమండ్ %డ% గోల్డ్ జ్యువెలరీ డైరెక్టర్ పరాగ్ షా మాట్లాడుతూ "మా శ్రీకాకుళం షోరూమ్ స్థానిక సౌందర్యాన్ని ప్రతిబింబించే డిజైన్లను ఆధునికత జోడించి అందిస్తుంది. ఇవి మదర్స్ డేకి సరిగ్గా సరిపోయేలా ఉంటాయి. మా ప్రత్యేక కలెక్షన్ ను అన్వేషించడానికి మరియు ఈ మదర్స్ డేని చిరస్మరణీయంగా మార్చుకోవడానికి మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము..." అని అన్నారు.

కిస్నా ఫ్రాంచైజ్ పార్ట్నర్, శ్రీమతి సరిత %డ% శ్రీనివాస రావు పుట్నూరు మాట్లాడుతూ " నమ్మకమైన వారసత్వంను శ్రీకాకుళంకు తీసుకువస్తూ కిస్నా తో భాగస్వామ్యం చేసుకోవటం పట్ల సంతోషంగా ఉన్నాము" అని అన్నారు.

## స్టీమ్ పవర్ సర్వీసెస్‌తో ఆజాద్ ఇంజనీరింగ్ ఒప్పందం



హైదరాబాద్ : ప్రెసిషన్ ఇంజనీరింగ్ లో ప్రపంచ అగ్రగామి అయిన ఆజాద్ ఇంజనీరింగ్, జిఈ వెర్నోవా స్టీమ్ పవర్ సర్వీసెస్ వ్యాపార విభాగంతో అదనపు దీర్ఘకాలిక సరఫరా ఒప్పందంపై సంతకం చేస్తున్నట్లు ప్రకటించింది. 53.5 మిలియన్ల డాలర్ల విలువైన ఈ ఒప్పందం 2030 వరకు ఆరు సంవత్సరాల పాటు ఉంటుంది.

ఈ అదనపు ఒప్పందం ఆజాద్ ఇంజనీరింగ్ యొక్క 7,600 చదరపు మీటర్ల ఇటీవలి ప్రారంభోత్సవ వేడుక తర్వాత ఒక కీలక మైలురాయి. భారతదేశంలోని హైదరాబాద్లోని తునికిబొల్లారంలో ఉన్న ఆజాద్ ఇంజనీరింగ్ యొక్క వాల్యూమ్ సామర్థ్య బాధ్యతలను తీర్చడానికి అంకితమైన లీన్ తయారీ సౌకర్యం. ఈ ఒప్పందం ప్రకారం, ఆజాద్ ఇంజనీరింగ్ అధునాతన అణు, పారిశ్రామిక మరియు ఉష్ణ విద్యుత్ పరిశ్రమల కోసం అత్యంత ఇంజనీరింగ్ మరియు సంక్లిష్టమైన భ్రమణ మరియు స్థిర ఎయిర్ఫాయిల్లను తయారు చేసి సరఫరా చేస్తుంది.

ఆజాద్ ఇంజనీరింగ్ ఛైర్మన్ మరియుసిఈఓ రాకేష్ చోప్దార్ మాట్లాడుతూ , "జిఈ వెర్నోవా స్టీమ్ పవర్ సర్వీసెస్ బిజినెస్ యూనిట్తో %వి%53.5 మిలియన్ల అదనపు దీర్ఘకాలిక ఒప్పందం 2013 నాటి మా వ్యూహాత్మక సంబంధంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ఒప్పందం హైదరాబాద్ లోని తునికిబొల్లారంలోని ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ %డ% ఇన్నోవేషన్ సెంటర్ లో

మా లీన్ తయారీ సౌకర్యం ఇటీవలి ప్రారంభోత్సవంతో కూడా సమానంగా ఉంటుంది, ఇది జిఈ వెర్నోవా స్టీమ్ పవర్ సర్వీసెస్ బిజినెస్ యూనిట్కు సామర్థ్య నిబద్ధతలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ విజయం మా సహకారం అంతటా అద్భుతమైన పట్టుదలను ప్రతిబింబిస్తుంది. మేము కఠినమైన అర్హత ప్రక్రియలను అధిగమించాము, మైక్రాన్ లలో కొలిచిన ఖచ్చితత్వ సహనాలను స్వాధీనం చేసుకున్నాము మరియు అనేక ఇంజనీరింగ్ సవాళ్లను జయించాము. సంవత్సరాల సాంకేతిక పురోగతి, ప్రత్యేక పరికరాల పెట్టుబడులు మరియు అచంచలమైన సంకల్పం డిమాండ్ ఉన్న సమయపాలన స్పెసిఫికేషన్ లను ఎదుర్కొంటున్నప్పుడు కూడా మమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాయి. 2030 వరకు ఈ ఆరు సంవత్సరాల ఒప్పందం ప్రపంచ విద్యుత్ ఉత్పత్తి సరఫరా గొలుసులో మా స్థానాన్ని బలపరుస్తుంది మరియు కీలకమైన అనువర్తనాల కోసం మా ఖచ్చితత్వ ఇంజనీరింగ్ సామర్థ్యాలను ధృవీకరిస్తుంది. ఈ ఒప్పందం అధునాతన తయారీ సామర్థ్యాలు మరియు నైపుణ్యం కలిగిన ప్రతిభలో పెట్టుబడి పెట్టడానికి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది అన్నారు.

## సురక్షిత మొబైల్ చెల్లింపులపై అవగాహన




దేశంలో అత్యంత విశ్వసనీయమైన, సురక్షితమైన మరియు వేగవంతమైన యుపిఐ ఆధారిత మొబైల్ చెల్లింపు ప్లాట్ఫామ్గా, పేటిఎం మే 3, 2025న గ్రేటర్ నోయిడాలోని స్కై మార్క్ బిల్డింగ్లోని దాని ప్రధాన కార్యాలయంలో సైబర్ నేరాల అవగాహన సెషన్ను నిర్వహించడం ద్వారా వినియోగదారు భద్రతకు తన నిబద్ధతను బలోపేతం చేసింది. ఈ సెషన్కు డిసిపి సైబర్ క్రైమ్, ప్రీతి యాదవ్ నాయకత్వం వహించారు మరియు డిజిటల్ చెల్లింపులకు సంబంధించిన వాస్తవ ప్రపంచ మోసాల నివారణ వ్యూహాలు మరియు భద్రతా పద్ధతులపై దృష్టి సారించారు. డిజిటల్ నమ్మకాన్ని బలోపేతం చేయడానికి మరియు సైబర్ మోసాన్ని గుర్తించడానికి మరియు నిరోధించడానికి సాధనాలతో దాని శ్రామిక శక్తి మరియు కస్టమర్లను శక్తివంతం చేయడానికి %ఖుివ్ఎ% యొక్క కొనసాగు తున్న ప్రయత్నాలలో ఈ చొరవ భాగం.

**సైబర్ మోసాలను నివారించడానికి 16 కీలక జాగ్రత్తలు**

మొబైల్ చెల్లింపులు మరియు యుపిఐ లావాదేవీలతో సంబంధం ఉన్న స్కామ్ల నుండి వ్యక్తులను రక్షించే లక్ష్యంతో 16 కార్యాచరణ దశలతో కూడిన లోతైన సలహాను డిసిపి ప్రీతి యాదవ్ పంచుకున్నారు

1. పోలీసు యూనిఫాంలో వ్యక్తులు కనిపించే తెలియని నంబర్ల నుండి వీడియో లేదా వాట్సాప్ కాల్లను నమ్మవద్దు. ఎల్లప్పుడూ అధికారిక మార్గాల ద్వారా గుర్తింపులను ధృవీకరించండి.
2. అటువంటి కాల్స్కు ప్రతిస్పందించే ముందు సమీపంలోని సైబర్ సెల్లు లేదా సిబిఐ, నార్కోటిక్స్ లేదా కొరియర్ సర్వీసెస్ వంటి విభాగాలతో నిర్ధారించండి.
3. నకిలీ జాబితాలను ప్రదర్శించే సెర్చ్ ఇంజన్లలో కస్టమర్ కేర్ నంబర్లను శోధించడం మానుకోండి. అధికారిక ప్లాట్ఫారమ్లను మాత్రమే ఉపయోగించండి.
4. మీ ఆధార్ లేదా మొబైల్ నంబర్ను కలిగి ఉన్న అనుమానాస్పద పార్శిల్ల గురించి క్లెయిమ్లను విస్మరించండి. ఇవి తరచుగా మోసపూరితమైనవి.
5. మీ అనుమతి లేకుండా బ్యాంక్ ఖాతా మీ ఆధార్తో లింక్ చేయబడిందని మీకు తెలిస్తే, వెంటనే బ్యాంకును సందర్శించి దర్యాప్తు చేసి బ్లాక్ చేయండి.
6. కోర్టు జారీ చేసిన వారెంట్లు వాట్సాప్ ద్వారా ఎప్పుడూ డెలివరీ చేయబడవు. స్థానిక చట్ట అమలు ద్వారా అటువంటి ఏవైనా క్లెయిమ్లను ధృవీకరించండి.
7. మెసేజింగ్ యాప్లపై మనీలాండరింగ్ లేదా హవాలా కేసుల గురించి ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ వ్యక్తులకు తెలియజేయవు.
8. అనుమానాస్పద డిపాజిట్లను "క్లియర్" చేయడానికి ఇతర ఖాతాలకు నిధులను బదిలీ చేయాలనే సూచనలను పాటించవద్దు. ఇది ఒక స్కామ్ కావచ్చు.
9. నిజమైన అధికారులు మొబైల్ వీడియో లేదా వాట్సాప్ కాల్ల ద్వారా వ్యక్తులను బెదిరించరు లేదా ఒత్తిడి చేయరు.
10. అనధికారిక కమ్యూనికేషన్ ద్వారా పోలీసు క్లియరెన్స్ సర్టిఫికెట్లు డిజిటల్గా జారీ చేయబడవు. ఇవి మోసపూరిత ప్రయత్నాలు.
11. కాల్స్ సమయంలో షేర్ చేయబడిన తెలియని లింక్లపై ఎప్పుడూ క్లిక్ చేయవద్దు లేదా అపరిచితుల నుండి మౌఖిక సూచనల మేరకు యాప్లను ఇన్స్టాల్ చేయవద్దు.
12. డిజిటల్ ప్లాట్ఫామ్ల ద్వారా బెదిరింపులకు గురైనా లేదా బెదిరించబడినా, వెంటనే పోలీసులకు ఈ విషయాన్ని నివేదించండి.
13. అనుమానాస్పద లింక్లతో పెట్టుబడులు, రుణాలు లేదా బీమాపై పెద్ద రాబడిని అందించే సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండండి.
14. భారీగా తగ్గింపు ధరలకు ఖరీదైన వస్తువులను ఆఫర్ చేయడానికి బదులుగా %ూూ%లు లేదా వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దు.
15. మోసం చేయడానికి ప్రయత్నించినట్లు మీరు అనుమానించినట్లయితే, సరైన చట్టపరమైన మార్గాల ద్వారా సంఘటనను వెంటనే నివేదించండి.
16. ఏదైనా సైబర్ నేర సంఘటన కోసం, 1930లో సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ను సంప్రదించండి లేదా %ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఱఅ% ద్వారా నివేదించండి. సురక్షితమైన మరియు వేగవంతమైన మొబైల్ చెల్లింపులపై పేటిఎం దృష్టి

బలమైన మోసం గుర్తింపు వ్యవస్థలు, వినియోగదారు రక్షణ విధానాలు మరియు బలమైన ఎన్క్రిప్షన్ టెక్నాలజీలను పొందుపరచడం ద్వారా %ూ% పేటిఎందేశంలో మొబైల్ చెల్లింపుల పరిణామానికి నాయకత్వం వహిస్తూనే ఉంది. పర్యావరణ వ్యవస్థ అంతటా సైబర్ భద్రత యొక్క ప్రాముఖ్యతను అవగాహన కల్పించడానికి మరియు బలోపేతం చేయడానికి కంపెనీ చట్ట అమలు మరియు నిపుణులతో క్రమం తప్పకుండా పాల్గొంటుంది.

వేగవంతమైన లావాదేవీ వేగం, సజావుగా యుపిఐ అనుభవాలు మరియు వినియోగదారు భద్రతకు నిబద్ధతతో, పేటిఎం నేడు భారతదేశంలో అత్యంత సురక్షితమైన మరియు వేగవంతమైన మొబైల్ చెల్లింపు యాప్గా విస్తృతంగా గుర్తింపు పొందింది.

## విజయవాడ మణిపాల్ హాస్పిటల్‌లో ఈసిఎంఓ సేవలు



విజయవాడ : క్లిష్టమైన ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో, వెంటిలేటర్లు మరియు మందులు అందుబాటులో లేనప్పుడు, ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ వంటి అధునాతన జోక్యాలు చాలా ముఖ్యమైనవి. ఇప్పుడు, మణిపాల్ హాస్పిటల్ విజయవాడ ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ సేవలను ప్రవేశపెట్టింది, ఇది శక్తివంతమైన ప్రాణాలను రక్షించే ఎంపికను అందిస్తోంది మరియు ఈ ప్రాంతంలో ప్రపంచ స్థాయి క్రిటికల్ కేర్కు ప్రాప్యతను బలోపేతం చేస్తుంది. ఐసాయు మరియు క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు టి. మాట్లాడుతూ, "అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ , తీవ్రమైన న్యుమోనియా, పల్మనరీ ఎంబాలిజం మరియు కార్డియాక్ సర్జరీ తర్వాత క్లిష్టమైన కేసులతో బాధపడుతున్న రోగులకు ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ ఒక ప్రాణాలను రక్షించే జోక్యంగా నిరూపించబడింది. భవిష్యత్తులో, అవయవ మార్పిడి కోసం కోతకు ముందు అవయవాలను సంరక్షించడానికి ఉపయోగించే టెక్నిక్ అయిన నార్మథెర్మిక్ రీజినల్ పెర్ఫ్యూజన్లో ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో, హైబ్రిడ్ ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ ఒక ఆశాజనకమైన ఆవిష్కరణగా ఉద్భవిస్తోంది, అవయవ సంరక్షణను ఆప్టిమైజ్ చేయడానికి మరియు అధునాతన క్రిటికల్ కేర్కు మద్దతు ఇవ్వడానికి వివిధ %జుజమీూ% పద్ధతుల ప్రయోజనాలను మిళితం చేస్తుంది." అన్నారు.

## సిగ్నిఫై తో సెల్కో భాగస్వామ్యం

లైటింగ్లో ప్రపంచ అగ్రగామి సిగ్నిఫై , సెల్కో ఫౌండేషన్తో కలిసి తన ప్రధాన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం 'స్వాస్థ్య కిరణ్' కింద కర్ణాటకలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విజయవం తంగా సోల రైజ్ చేసింది. ఈ పరివర్తనాత్మక ప్రయత్నంతో గ్రామీణ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో లైటింగ్, నమ్మకమైన విద్యుత్తుకు అంతరాయం లేకుండా సేవల అందుబాటును నిర్ధారించడం, పేదలకు ఆరోగ్య సంరక్షణ సేవల నాణ్యతనుగణనీయంగా పెంచే లక్ష్యాన్ని కలిగి ఉంది. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 కిలోవాట్ సోలార్ ప్యానెల్, 19.2 కిలోవాట్ బ్యాటరీ, 6కిలోవాట్ సోలార్ పిసియు అమర్చగా, కీలకమైన ఆరోగ్య సంరక్షణ కార్యకలాపాలు, లైటింగ్, అవసరమైన వైద్య పరికరాలకు నిరంతర విద్యుత్ సరఫరాను ఇది హామీ ఇస్తుంది. ఈ ప్రయత్నంతో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏటా సుమారు 7,000 విద్యుత్ యూనిట్లు, మొత్తం 10 కేంద్రాలలో 70,000 యూనిట్లు ఆదా అవుతాయని అంచనా. దీనితో సంవత్సరానికి ₹4.5 లక్షల ఆర్థిక ఆదా అవుతుందని అంచనా వేయబడింది. అదే సమయంలో సంవత్సరానికి సుమారు 50 మెట్రిక్ టన్నుల కర్బన్ ఉద్గారాలు తగ్గిపోతాయి- మెరుగైన ఆరోగ్య సంరక్షణ సరఫరాతో పాటు పచ్చదనం, మరింత స్థిరమైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రారంభోత్సవంలో తుమకూరు జిల్లా ఆరోగ్య కార్యాలయం, టి.బి. అధికారి డాక్టర్ మోహన్దాస్, సిరా బ్లాక్ తాలూకా ఆరోగ్య అధికారి డాక్టర్ సిద్ధేశ్వర, గ్రామ పంచాయతీ ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్ట్ కీలక సహకారాన్ని వారు ప్రశంసించారు. సిగ్నిఫై-గ్రేటర్ ఇండియా మార్కెటింగ్, వ్యూహం, గవర్నమెంట్ అఫైర్స్, మరియు సీఎస్ఆర్ విభాగాధిపతి నిఖిల్ గుప్తా ఈ ప్రాజెక్ట్ గురించి వివరిస్తూ, "సిగ్నిఫైలో, మా కార్పొరేట్ సామాజిక బాధ్యతల ప్రయత్నాల ద్వారా సముదాయాలపై సానుకూల ప్రభావాన్ని సృష్టించేందుకు మా లైటింగ్ నైపుణ్యాన్ని ఉపయోగించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. పాజెక్ట్ గ్రామీణ కర్ణాటకలో కీలకమైన ఆరోగ్య సంరక్షణ సేవలకు శక్తినివ్వడానికి నమ్మకమైన మరియు స్థిరమైన శక్తిని అందించడం ద్వారా ఈ నిబద్ధతకు ఉదాహరణ. లక్షలాది మంది ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో సెల్కో ఫౌండేషన్తో భాగస్వామ్యం కావడం మాకు గర్వకారణం" అని పేర్కొన్నారు.

## సెకీతో రిలయన్స్ ఎన్‌యు సన్‌టెక్ ఒప్పందం




ముంబై : రిలయన్స్ పవర్ లిమిటెడ్ (రిలయన్స్ పవర్) అనుబంధ సంస్థ, రిలయన్స్ ఎన్యు సన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రముఖ నవరత్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో 25 సంవత్సరాల దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం పై సంతకం చేసింది. ఈ వ్యూహాత్మక ఒప్పందం భారతదేశంలో ఇప్పటివరకు జరిగిన అత్యంత ముఖ్య మైన దీర్ఘకాలిక విద్యుత్ సరఫరా ఏర్పాట్లలో ఒకటి. ఇది దేశం స్వచ్ఛమైన శక్తికి మారడంలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ, రిలయన్స్ ఎన్యు సన్టెక్ ఆసియాలోనే అతిపెద్ద సింగిల్-లొకేషన్ ఇంటిగ్రే టెడ్ సోలార్ అండ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టును రాబోయే 24 నెలల్లో అభివృద్ధి చేసి ప్రారం భించనుంది. ఈ ప్రాజెక్టుకు ₹10,000 కోట్ల వరకు మూలధన పెట్టుబడి అవసరం. ఇది కార్యాచరణ ఉన్నతి, దీర్ఘకాలిక విలువ సృష్టికి గణనీయమైన వ్యూహాత్మక నిబద్ధతను సూచిస్తుంది. ఇది దేశ ప్రతిష్టాత్మక పునరు త్పాదక ఇంధన లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది. భారతదేశ గ్రీన్ ఎనర్జీ పర్యావరణ వ్యవస్థలో కీలక పాత్ర పోషించే రిలయన్స్ పవర్ స్థానాన్ని మరింత బలపరుస్తుంది.

## మొబిల్ 1 ప్రచారకర్తలుగా హృతిక్ & రాకేష్ రోషన్




న్యూఢిల్లీ భారతదేశంలో మొబిల్ బ్రాండెడ్ లూబ్రికెంట్లను మార్కెట్ చేస్తున్న, ఎక్సాన్ మొబిల్ అనుబంధ సంస్థ ఎక్సాన్మొబిల్ లూబ్రికెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తన కొనసాగుతున్న 'అన్ఫర్గెటబుల్ జర్నీస్' ప్రచారంలో భాగంగా తన కొత్త వాణిజ్య ప్రకటన ప్రారంభించింది. తాజా ప్రచారం ప్రపంచం లోని ప్రముఖ సింథటిక్ ఇంజిన్ ఆయిల్ బ్రాండ్ మొబిల్ 1ను ప్రముఖంగా చాటిచెబుతుంది. బాలీవుడ్ ఐకాన్ హృతిక్ రోషన్ నటించే ఈ వాణిజ్య ప్రకటన, హృతిక్ డ్రైవ్, కలలు కనేవారు, విజయసాధకులు ఉన్న భారతదేశం మరియు మొబిల్ 1 పనితీరు మధ్య శక్తివంతమైన సినర్జీని ఆకర్షిస్తుంది. ఇవన్నీ ఉమ్మడి అభిరుచి, నిరంతర శ్రేష్ఠత సాధన ద్వారా మిళితమయ్యాయి.

2023లో మొబిల్ ప్రచారకర్తగా చేరిన నటుడు హృతిక్ రోషన్, మాట్లాడుతూ, "మొబిల్ 1 తో నా భాగస్వామ్యం ఎప్పుడూ సులభంగానే అనిపించింది. ఇది అత్యున్నత పనితీరు, వినూత్నతలకు నిలయమైన ఇంజిన్ ఆయిల్ బ్రాండ్. ఆత్మవిశ్వాసాన్ని వెలికితీసే లక్షణాలు గలది. 'మరపురాని ప్రయాణాలు' ప్రచారం జీవితం కేవలం గమ్యస్థానాల గురించి కాదు -ఇది మరపురాని ప్రయాణాన్ని అనుభవాల గురించి అనే నా సొంత నమ్మకాన్ని తెలియజస్తుంది. ఈ ప్రచారం నాకు మరపురాని, అద్భుతమైన ప్రత్యేకమైన అనుభవాన్ని ఇచ్చింది - నా తండ్రితో మొదటిసారిగా స్క్రీన్ పంచుకునే అవకాశం" అని అన్నారు. నిర్మాత, దర్శకుడు రాకేష్ రోషన్ మాట్లాడుతూ, "నా కుమారుడు హృతిక్తో మొదటిసారి స్క్రీన్ను పంచుకోవడం నాకు నిజంగా ఉత్సాహంగా ఉంది. ఇది ఒక తండ్రిగా మాత్రమే కాకుండా అతని అద్భుత ప్రయాణాన్ని చూసిన వ్యక్తిగా ఒక ప్రత్యేకమైన క్షణం. 'మరపురాని ప్రయాణాలు' ప్రచారంలో మా భాగస్వామ్యం మరింత అర్థవంతంగా అనిపిస్తుంది, ఎందుకంటే మేమిద్దరం శ్రేష్ఠత కోసం ఒక అభిరుచిని పంచుకుంటాం" అని అన్నారు.

## నథింగ్ సిఎంఎఫ్ ఫోన్2 ప్రో, బడ్స్ 2 ప్లస్ విడుదల



లండన్-ఆధారితమైన టెక్నాలజీ కంపెనీ నథింగ్ ఉప-బ్రాండ్ అయిన సిఎంఎఫ్ నాలుగు కొత్త ఉత్పత్తులను ప్రకటించింది, అవి - సిఎంఎఫ్ ఫోన్ 2 ప్రో, బడ్స్ 2, బడ్స్ 2 ప్లస్ మరియు బడ్స్ 2ఏ. కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ ఇండియా స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్ నివేదిక ఈ త్రైమాసికంలో ఇండియాలో అత్యంత వేగంగా - ఎదుగుతున్న స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌గా నథింగ్ ను పేర్కొనడంతో, ఏటేటా 156% ఆకట్టుకునే వృద్ధిని నమోదు చేస్తూ అది ఈ సంవత్సరం తన బలమైన ప్రారంభాన్ని కొనసాగించింది. వరుసగా ఐదవ త్రైమాసికంలో అత్యంత వేగంగా - ఎదుగుతున్న స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌గా నథింగ్ తన స్థానాన్ని నిలబెట్టుకొని పదిలం చేసుకుంది. ఈ సాధనతో నథింగ్, గడచిన దశాబ్దంలో భారతీయ మార్కెట్లో ఈ గణనీయమైన మైలురాయిని చేరుకున్న ఏకైక బ్రాండ్ అయింది. ఈ విభాగంలోనే అత్యుత్తమమైన మూడు-కెమెరాల సిస్టమ్, అద్భుతమైన ప్రకాశవంతమైన డిస్‌ప్లే మరియు ప్రీమియం డిజైన్‌తో, సిఎంఎఫ్ ఫోన్ 2 ప్రో అనేది అల్టిమేట్ డైలీ స్మార్ట్‌ఫోన్ అయింది. కేవలం 7.8 ఎంఎం పలచని మరియు కేవలం 185 గ్రాముల బరువుతో, ఇది నథింగ్ ఇప్పటివరకు రూపొందించని అత్యంత పలచని మరియు తేలికైన స్మార్ట్‌ఫోన్ -సిఎంఎఫ్ ఫోన్ 1 కంటే 5% పలచనగా ఉంటుంది. ఇది నాలుగు రంగులలో లభిస్తోంది: తెలుపు, నలుపు, ఆరంజ్ మరియు లేత ఆకుపచ్చ, ప్రతీదీ విశిష్టమైన ఫినిష్‌లు మరియు టెక్స్‌చర్లను కలిగి ఉంటుంది.

## సామ్సంగ్ ప్రీమియం ఏఐ -ఇంటిగ్రేటెడ్ క్యుఎల్ఈడి టివి సిరీస్




గురుగ్రామ్, : భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, మే 1, 2025 నుండి అమెజాన్, ఫ్లిప్ కార్ట్ మరియు శాం సంగ్ జ కాం లలో అందుబాటులో ఉన్న దాని కొత్త శ్రేణి ఏఐ -ఆధారిత క్యుఎల్ఈడి టివి మరియు క్రిస్టల్ క్లియర్ 4కె యుహెచ్ డి టివి లను అందుబాటులో ఉంచినట్లు ప్రకటించింది. అత్యుత్తమ గృహ వినోద అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన కొత్త శ్రేణిలో క్యుఎల్ఈడి సిరీస్ - క్యూఈఎఫ్ 1, అత్యాధునిక ఏఐ సాంకేతికతతో అమర్చబడి ఉంటుంది, క్లియర్ 4కె యుహెచ్ డి టివి సిరీస్ - యుఈ81, యుఈ84 మరియు %ఖజు%86 ఉన్నాయి. అద్భుతమైన స్పష్టత, రంగు మరియు సూక్ష్మ అంశాలను అందించడానికి రూపొందించబడింది, ఇది అద్భుతమైన రంగు ఖచ్చితత్వం మరియు మన్నికను అందిస్తుంది.

ఈ ఆవిష్కరణ లో అత్యంత కీలకంగా క్యుఎల్ఈడి టీవీ ఉంది, ఇది అద్భుతమైన రంగు ఖచ్చితత్వం , మన్నికను అందించడానికి రియల్ , సేఫ్ క్వాంటం డాట్ టెక్నాలజీని కలిగి ఉంది. అసమానమైన రంగు ఖచ్చితత్వం కోసం ట్రూ క్వాంటం డాట్లను కలిగి ఉన్న ఈ టీవీలు క్యాన్సర్ కారకంగా భావించే హానికరమైన పదార్థమైన కాడ్మియం కలిగి ఉండవు , ఇది భద్రత మరియు ఉన్నతమైన పనితీరును నిర్ధారిస్తుంది.

సామ్సంగ్ ఇండియా విజువల్ డిస్ప్లే బిజినెస్ సీనియర్ డైరెక్టర్ విప్లవ్ డాంగ్ మాట్లాడుతూ, "సామ్సంగ్ వద్ద , గృహ వినోదాన్ని పునర్నిర్వచించే ఉత్పత్తులను అందించడానికి మేము నిరంతరం ఆవిష్కరణల సరిహద్దులను ముందుకు తెస్తున్నాము. మా ఏఐ -మెరుగైన క్యుఎల్ఈడి మరియు క్రిస్టల్ క్లియర్ 4కె యుహెచ్ డి టీవీలను విడుదల చేయటంతో, మేము వినియోగదారులకు వీక్షణ అనుభవాన్ని పెంచుతున్నాము, అధునాతన వినోదాన్ని అందిస్తున్నాము. సామ్సంగ్ విజన్ ఏఐ శక్తితో కూడిన ఈ మోడల్లు, మెరుగైన చిత్ర నాణ్యత కోసం తెలివైన దృశ్య గుర్తింపును అందిస్తాయి, ప్రతి ఫ్రేమ్ను మరింత లీనమయ్యేలా చేస్తాయి. ఈ ఆవిష్కరణ మరిన్ని ఇళ్లకు తెలివైన వీక్షణ అనుభవాలను అందించడంలో మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది, ఆవిష్కరణ, సౌలభ్యం మరియు విశ్వసనీయతతో మా వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీరుస్తుంది" అని అన్నారు.

# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ కీలక భేటీ..

ఢిల్లీ: భారత్, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ.. జాతీయ భద్రతా సలహాదారు, ఎయిర్చీఫ్ మార్షల్ ఏపీ సింగ్తో తాజాగా సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఇక, సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు అవుతున్నారు. ఇప్పటికే త్రివిధ దళాల అధికారులతో భేటీ అయ్యారు.
ఇదిలా ఉండగా.. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ సైనిక దళాలకు ఆయుధాలను సరఫరా చేసే మ్యునిషన్స్ ఇండియా లిమిటెడ్కు చెందిన రెండు ఆయుధ కర్మాగారాల సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కర్మాగారంతోపాటు మధ్యప్రదేశ్లోని జబల్పూర్ జిల్లా ఖమరియాలో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సిబ్బందికి శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.
జాతీయ భద్రతతోపాటు ప్రస్తుత కీలక సమయంలోని నిర్వహణ అత్యవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చంద్రపూర్ జిల్లా కర్మాగారం అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్లో ఉత్పత్తి లక్ష్యాలను సాధించలేకపోయామని, ఆ లోటును భర్తీ చేయడానికే దీర్ఘకాల సెలవులను తక్షణం రద్దు చేస్తున్నట్లు ఖమరియా ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు.



# బోధకులు వద్దు.. భాగస్వాములు కావాలి

- భారత్ తో యూరప్ సన్నిహిత సంబంధాలుండాలి
- ఇందుకు స్నేహ స్వభావం, పరస్పర ఆసక్తి ఉండాలి
- యూరప్ దేశాలు వాస్తవిక వైపు అడుగులు వేయగలరా అని నిలదీత
- మీ సమస్యలు ప్రపంచ సమస్యలుగా చూపిస్తున్నారని ఆగ్రహం
- యూరప్ దేశాధినేతలతో సమావేశమైన భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్



న్యూఢిల్లీ : భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ యూరప్ దేశాధినేతలతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. భారత్తో యూరప్ సన్నిహిత సంబంధాలు నెలకొల్పాలంటే స్నేహస్వభావం, పరస్పర ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. ప్రపంచం ఎలా పని చేస్తుందో గమనించాలని సూచించారు. న్యూదిల్లీ ప్రపంచ దేశాల వైపు చూసినప్పుడు బోధకుల కోసం కాకుండా..భాగస్వాముల కోసం ఎదురు చూస్తోందని వ్యాఖ్యానించారు. బోధకులు బయటి వారికి చెప్పే విషయాలను తమ సొంతం దేశంలో పాటించరని జైశంకర్ అన్నారు. యూరప్లోని చాలా ప్రాంతాలు ఇప్పుడు అటువంటి సమస్యనే ఎదుర్కొంటున్నాయని తెలిపారు.
భారత్కు యూరప్తో దాదాపు 40ఏళ్ల స్నేహబంధం ఉందని..కొన్నేళ్లక్రితం దానితో పలు ఒప్పందాలు చేసుకున్నామని జైశంకర్ పేర్కొన్నారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధ నివారణకు మాస్కో ప్రమేయం లేకుండా పశ్చిమ దేశాలు చేసిన పలు ప్రయత్నాలను విదేశాంగ మంత్రి విమర్శించారు. భారత్ ఎల్లప్పుడూ వాస్తవికతను సమర్థిస్తుందని ఆయన పేర్కొన్నారు
ఇప్పుడు యూరప్ దేశాలు వాస్తవిక వైపు అడుగులు వేయగలరా లేదా అనేది చూడాలి. మనం భాగస్వామ్యాన్ని చేసుకోవాలంటే, కొంత అవగాహన ఉండాలి, కొంత సున్నితత్వం ఉండాలి, పరస్పర ప్రయోజనాల పట్ల అవగాహ ఉండాలి, ప్రపంచం ఎలా పనిచేస్తుందో గ్రహించాలి, ఈ విషయంలో కొన్ని యూరప్ దేశాలు సమర్థవంతంగా ఉండగా, మరికొన్ని వెనుకబడి ఉన్నాయన్నారు.ఐస్లాండ్ మాజీ అధ్యక్షుడు గ్రిమ్సన్ తదితరులతో జరిగిన చర్చావేదికలో యూరప్ తీరును జైశంకర్ బహిర్గతం చేశారు. యూరప్ దేశాల నుంచి భారత్ ఏం కోరుకుంటుదని అడిగిన ప్రశ్నలో భాగంగా జై శంకర్ఇలా సమాధానమిచ్చారు. 'మనం ప్రపంచాన్ని చూసినప్పుడు, భాగస్వాముల కోసం చూస్తాం. ముఖ్యంగా కొన్ని విదేశాలు చాలా బోధనలు చేస్తారు, వాటిని సొంత దేశంలో ఆచరించరు. కొన్ని యూరప్ దేశాలు ఇప్పటికీ ఈ సమస్యతో పోరాడుతున్నాయని నేను నమ్ముతున్నాను' అని అన్నారు. యూరోపియన్ దేశాలు భారత భౌగోళిక రాజకీయ వైఖరిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. భారతదేశం "బోధించే వారి" కోసం కాదని, భాగస్వాములను కోరుకుంటుందని చెప్పారు.
భౌగోళిక రాజకీయ అంశాలపై న్యూఢిల్లీ వైఖరిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్న యూరోపియన్ దేశాలను విమర్శిస్తూ, భారతదేశం "బోధకుల కోసం కాదు" భాగస్వాముల కోసం చూస్తుందని, యూరప్లోని కొన్ని దేశాలు "ఇప్పటికీ ఆ సమస్యతో పోరాడుతున్నాయి" అని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. ఐస్లాండ్ మాజీ అధ్యక్షుడు %బా+% గ్రిమ్సన్, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ అధిపతి సమీర్ సరన్తో జరిగిన సంభాషణలో యూరప్ తీరును ఆయన బహిర్గతం చేశారు.
యూరప్ దేశాల నుంచి భారత్ ఏం ఆశిస్తుందని అడిగిన ప్రశ్నకు సమాధానంగా జైశంకర్ మాట్లాడుతూ.. " మనం ప్రపంచాన్ని చూసినప్పుడు, భాగస్వాముల కోసం చూస్తాము. ముఖ్యంగా కొన్ని విదేశాలు చాలా బోధనలు చేస్తారు, కానీ వాటిని సొంత దేశంలో ఆచరించరు. కొన్ని యూరప్ దేశాలు ఇప్పటికీ ఈ సమస్యతో పోరాడుతున్నాయని నేను భావిస్తున్నాను. వాటిలో కొన్ని మారిపోయాయి." అని వెస్ట్రన్ దేశాలను తీవ్రంగా విమర్శించారు.
"ఇప్పుడు యూరప్ దేశాలు వాస్తవిక వైపు అడుగులు వేయగలరా లేదా అనేది చూడాలి. మనం భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే, కొంత అవగాహన ఉండాలి, కొంత సున్నితత్వం ఉండాలి, పరస్పర ప్రయోజనాల పట్ల అవగాహన ఉండాలి, ప్రపంచం ఎలా పనిచేస్తుందో గ్రహించాలి, ఈ విషయంలో కొన్ని యూరప్ దేశాలు సమర్థంగా ఉన్నాయి. మరికొన్ని వెనకబడి ఉన్నాయి." అని అన్నారు.
గతంలో కూడా జైశంకర్ వెస్ట్రన్ దేశాలు, ముఖ్యంగా యూరప్ దేశాల విషయంలో కఠినమైన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధ సమయంలో వెస్ట్రన్ దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షల్ని ధిక్కరించి భారత్ రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంది. ఈ నిర్ణయాన్ని వెస్ట్రన్ మీడియా ప్రశ్నించింది. దీనికి సమాధానంగా జైశంకర్ మాట్లాడుతూ.. భారత్ దిగుమతి చేసుకునే చమురును, యూరప్ మొత్తం మధ్యాహ్నానికే వాడుకుంటుందని చివాట్లు పెట్టారు. యూరప్ సమస్యలు ప్రపంచ సమస్యలుగా చూపిస్తుందని, ప్రపంచ సమస్యల్ని మాత్రం పట్టించుకోలేదని అన్నారు.

## ఉక్రెయిన్ పై అణ్వాయుధాలను ఉపయోగించం

### రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడి



మాస్కో: ఉక్రెయిన్పై అణ్వాయుధాలను ఉపయోగించే అవసరం తలెత్తదని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించారు. ఆ పరిస్థితి ఏర్పడదని తాను ఆశిస్తున్నట్లు స్పష్టం చేశారు. రష్యా అధికారిక టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి తార్కిక ముగింపు తీసుకురావడానికి రష్యా వద్ద బలం ఉందని ఆయన పేర్కొన్నారు. రష్యన్ భూభాగంపై ఉక్రెయిన్ దాడుల గురించి అడిగిన ప్రశ్నకు పుతిన్ సమాధానమిస్తూ "ఆ దేశంపై అణ్వాయుధాలను ఉపయోగించాల్సిన అవసరం రష్యాకు లేదు. 2022లో ప్రారంభించిన యుద్ధాన్ని రష్యా కోరుకునే విధంగా ముగించడానికి మా వద్ద తగిన బలం, వనరులు ఉన్నాయి" అని చెప్పారు. 2024 నవంబర్లో రష్యా అణు సిద్ధాంతం పునరుద్ధరణ పత్రాలపై పుతిన్ సంతకం చేశారు. ప్రపంచంలోని అతిపెద్ద అణు ఆయుధాగారాన్ని ఉపయోగించుకోవడానికి వీలు కల్పించే పరిస్థితులను ఆయన వివరించారు. అయితే.. ఉక్రెయిన్పై ఆ అవసరం రాదని తాజాగా స్పష్టం చేశారు. రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. వివాదాన్ని దౌత్య మార్గాల్లో ముగించాలని ట్రంప్ చెప్పగా.. శాంతి పరిష్కారం కోసం చర్చలు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ ప్రకటించిన విషయం తెలిసిందే.
మరోవైపు రష్యా నిర్వహిస్తున్న 'విక్టరీ డే' కవాతుకు హాజరయ్యే విదేశీ ప్రముఖుల ప్రాణాలకు తాను హామీ ఇవ్వలేనంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ హెచ్చరిక జారీ చేశారు. 'విక్టరీ డే' 80వ వార్షికోత్సవాలను ఈ నెల 9న భారీగా నిర్వహించడానికి మాస్కో సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఉక్రెయిన్ ముందు మాస్కో ఉంచింది. దీన్ని జెలెన్స్కీ శనివారం తిరస్కరించారు.

## ఇజ్రాయిల్ పై హౌతీ క్షిపణి దాడి



హౌతీ ఉగ్రవాదులు ఇజ్రాయిల్ పై బాలిస్టిక్ మిస్సైల్తో విరుచుకుపడ్డారు. ఆదివారం. ఇజ్రాయిల్లో అతిపెద్ద విమానాశ్రయమైన టెల్ అవీవ్ లోని బెన్ గురియన్ ఎయిర్ పోర్ట్ పైకి క్షిపణితో ఎటాక్ చేశారు. దీంతో ఒక్కసారిగా ఇజ్రాయిల్ ప్రజల్లో భయాందోళనలకు గురయ్యారు. ఎయిర్ పోర్ట్ టెర్మినల్ 3 నుంచి కేవలం 75 మీటర్ల దూరంలోనే క్షిపణి పడింది. మిస్సైల్ ధాటికి 25 మీటర్ల లోతైన భారీ గొయ్యి ఏర్పడింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.
ఇజ్రాయిల్కి ఉన్న శక్తివంతమైన నాలుగు అంచెల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను దాటుకుని క్షిపణి దాడి జరగడం సంచలనం కలిగిస్తోంది. క్షిపణి విమానాశ్రయం సమీపంలో పడకుండా అడ్డగించిన అనేక ప్రయత్నాలు విఫలమయ్యాయని ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) తెలిపింది. ఒక్కసారిగా మిస్సైల్ దాడి జరగడంతో ప్రయాణికులు భయంతో పరుగులు తీశారు. ఈ దాడిలో 8 మంది గాయపడినట్లు ఇజ్రాయిల్ అధికారులు వెల్లడించారు.
**భారత్ అలర్ట్..** మరోవైపు, ఇజ్రాయెల్పై హౌతీ ఎటాక్తో భారత్ అప్రమత్తమైంది. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్కు ఎయిరిండియా విమానాలను రద్దు చేసింది. టెల్ అవీవ్కు వెళ్లే విమాన సర్వీసులను అబుదాబికి మళ్లించింది. రెండు రోజుల పాటు టెల్ అవీవ్కు సర్వీసులను రద్దు చేసింది.ం

# 130 అణుబాంబులతో రెడీగా ఉన్నాం



- ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతల వేళ పాక్ మరో బహిరంగ హెచ్చరిక..
- రష్యాలోని పాకిస్థాన్ రాయబారి ముహమ్మద్ ఖలీద్ జమాలి బెదిరింపులు
- గతవారం ఇదే తరహాలో పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసి వ్యాఖ్యలు
- భారత్ ఏ సమయంలోనైనా దాడిచేయొచ్చనే భయం వ్యక్తమైందంటున్న పరిశీలకులు

పెషావర్ : కశ్మీర్లోని పహల్గామ్లో గత నెలలో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఈక్రమంలోనే రష్యాలోని పాకిస్థాన్ రాయబారి ముహమ్మద్ ఖలీద్ జమాలి మన దేశానికి బహిరంగంగానే తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ భారత్, పాకిస్థాన్ పై దాడికి దిగితే.. అణ్వాయుధాలతో సహా తమ వద్ద ఉన్న పూర్తిస్థాయి శక్తిని ప్రయోగించాల్సి వస్తోందని ఓ న్యూస్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బహిరంగంగానే మాట్లాడారు. భారత్ పై పాక్ అణుబాంబులతో దాడికి సిద్ధంగా ఉందని జమాలి సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇప్పటికే రుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతల వేళ పాక్ రాయబారి వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి.
మన దేశంపై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పి హింసకు పాల్పడటమే కాకుండా ఇప్పుడు అణ్వాయుధాలతో దాడి చేస్తామంటూ పాకిస్థాన్ బహిరంగంగానే సంచలన వ్యాఖ్యలు చేస్తోంది. ఇటీవల వారం రోజుల క్రితం పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసి కూడా భారతదేశంపై వేయడానికి పాకిస్థాన్ వద్ద 130 అణుబాంబులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు రష్యాలోని పాకిస్థాన్ రాయబారి మహమ్మద్ ఖాలిద్ జమాలి కూడా ఇలానే బహిరంగ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ పై భారత్ దాడిచేస్తే చూస్తూ ఊరుకోమని, అణ్వాయుధాలతో ప్రతిదాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.
రష్యా రాజధాని నగరం అయిన మాస్కోలో అక్కడి మీడియాతో పాకిస్థాన్ రాయబారి ముహమ్మద్ ఖాలిద్ జమాలీ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పాకిస్థాన్ గడ్డపై భారత్ సైనిక దాడులు చేయాలని వ్యూహాలు రచిస్తోందని.. తమకు విశ్వసనీయ నిఘావర్గాల సమాచారం ఉందని ఆయన అన్నారు. పాకిస్థాన్ లోని కొన్ని ప్రాంతాలపై దాడి చేసేందుకు భారత్ నిర్ణయించిందని అతను చెప్పారు. వీలైనంత త్వరలోనే ఈ దాడులు జరిగే అవకాశం ఉందని జమాలీ పేర్కొన్నారు. ఒకవేళ ఇదే జరిగితే భారత్ పై అణుబాంబులతో దాడి చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.
రష్యాలోని పాక్ రాయబారి జమాలీ మాటలను బట్టి భారత్ ఏ సమయంలోనైనా దాడిచేయొచ్చనే భయంతో పాకిస్థాన్ క్లియర్ కట్ గా అర్థం అవుతోంది. అందుకే ముందుగానే అణ్వాయుధాలు ఉన్నాయని చెబుతూ.. భారత్ ను భయపెట్టే ప్రయత్నాలు చేస్తోంది. కానీ భారత ప్రభుత్వం దీనిపై చాలా క్లారిటీగా ఉంది. ఎట్టి పరిస్థితుల్లో పహల్గాం ఉగ్రదాడికి కారణమైన పాక్ ను వదిలిపెట్టేదే లేదని చెబుతోంది.

### అయోధ్య రామమందిరంలోకి ముస్లిం మహిళ

## అరెస్ట్ చేసిన పోలీసులు



అయోధ్య : ఉత్తర్రప్రదేశ్లోని అయోధ్య రామమందిరంలో కలకలం రేగింది. ముఖాన్ని నీలిరంగు వస్త్రంతో కప్పుకొని ఆలయ ప్రాంగణంలో అనుమానాస్పదంగా తిరిగిన ముస్లిం మహిళను పోలీసులు అరెస్టు చేశారు. అదే సమయంలో ఓ యువకుడు కెమెరా కళ్లద్దాలను ధరించి ఆలయంలోకి ప్రవేశించేందుకు యత్నిస్తూ దొరికిపోయాడు.
శుక్రవారం మధ్యాహ్నం మరికొందరు మహిళలతో కలిసి ఓ ముస్లిం మహిళ అయోధ్య రామమందిరంలోకి ప్రవేశించింది. ఆమె మొహంపై నీలిరంగు వస్త్రాన్ని కప్పుకుని ఆలయం పరిసరాలన్నీ తిరిగింది. ఈ క్రమంలో భద్రతా సిబ్బందికి సదరు మహిళపై అనుమానం వచ్చింది. దీంతో ఆలయం నిష్క్రమణ ద్వారం వద్దనున్న భద్రతా సిబ్బందికి సమాచారాన్ని అందించారు. ఆలయం లోపలి నుంచి బయటి వైపునకు వెళ్లే దాకా ఆమెపై నిఘా పెట్టారు. చివరకు అయోధ్య రామమందిరం నిష్క్రమణ ద్వారం వద్ద సదరు మహిళను భద్రతా సిబ్బంది ఆపారు. అయితే ఆమె వారితో గొడవకు దిగింది. ఎందుకు ఆపుతున్నారని నిలదీసింది.
అదే సమయంలో భద్రతా సిబ్బంది తమ ఉన్నతాధికారులకు కీలక సమాచారాన్ని చేరవేశారు. సదరు మహిళ తీరుపై తమకు అనుమానం ఉందని తెలిపారు. తదుపరిగా ఆమెను రామ జన్మభూమి పోలీస్ స్టేషన్కు పంపారు. అక్కడ ఆమెను పోలీసులు ప్రశ్నించి పేరు, చిరునామా, కుటుంబ నేపథ్యం వంటి వివరాలన్నీ సేకరించారు. అనంతరం ఆ మహిళను మహిళా పోలీస్ స్టేషన్లో ఉంచారు. తన పేరు ఇరిమ్ అని, మహారాష్ట్ర నుంచి అయోధ్యకు వచ్చానని విచారణలో పోలీసులకు ఆమె తెలిపింది. దీంతో మహారాష్ట్రలోని ఆమె కుటుంబీకులను పోలీసులు సంప్రదించారు. విచారణ నిమిత్తం అయోధ్యకు రావాలని వారిని ఆదేశించారు.
మరోవైపు కెమెరా కళ్లద్దాలను ధరించి ప్రవేశించేందుకు యత్నం ఒక యువకుడు కెమెరా కళ్లద్దాలు ధరించి అయోధ్య రామమందిరం ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు యత్నించాడు. ఈ క్రమంలో అతడి కెమెరా కళ్లద్దాలను భద్రతా సిబ్బంది గుర్తించి ఆపేశారు. విచారణ కోసం అతడిని రామ జన్మభూమి పోలీస్ స్టేషన్కు పంపించారు. అతడిని ప్రశ్నించి ఊరు, పేరు, కుటుంబ నేపథ్యం వంటి వివరాలను సేకరించామని అయోధ్య పోలీస్ స్టేషన్ సీఓ అశుతోష్ తివారీ తెలిపారు. సదరు యువకుడు ఇచ్చిన చిరునామా, పేరు వంటి వివరాలు సరైనవా కాదా అనేది ధ్రువీకరిస్తున్నట్లు చెప్పారు.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత

- కరాచీ తీరానికి చేరిన తుర్కియే 'టీజీసీ బుయుకడా' భారీ యుద్ధ
- జలాంతర్గాములకు వ్యతిరేకంగా పని చేయగల సామర్థ్యం దీని సొంతం
- గస్తీ కాయడంలో దీనిది అందవేసిన చేయి



కరాచీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. భారత్లోని పాక్ జాతీయులను దేశం నుంచి వెళ్లగొట్టడమే కాకుండా.. సింధు నదీ జలాల ఒప్పందం రద్దు, పాక్ విమానాలకు భారత్ గగనతలం మూసివేయడం, దిగుమతులను స్తంభింపజేయడం లాంటి చర్యలతో పాక్ను అన్నివైపుల నుంచి భారత్ బంధిస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఎలాంటి పరిణామాలను చవిచూడాల్సి వస్తుందోనని, పాకిస్థాన్ భయాందోళనలకు గురవుతోంది. మద్దతు కూడగట్టుకునేందుకు యత్నిస్తోంది.
ఈ క్రమంలోనే తన మిత్రదేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు భారత్కు సమాచారం ఉంది. దానికి మరింత బలం చేకూర్చేలా.. తాజాగా తుర్కియేకు చెందిన 'టీజీసీ బుయుకడా' అనే భారీ యుద్ధ నౌక కరాచీ తీరాన్ని చేరింది. 2013లో జలప్రవేశం చేసిన ఈ నౌక జలాంతర్గాములకు వ్యతిరేకంగా పని చేయగలదు. గస్తీ కాయడంలో దీనిది అందవేసిన చేయి. పలు నౌకాదళ విన్యాసాల్లో పాల్గొని గుర్తింపు తెచ్చుకుంది. పాకిస్థాన్కు చెందిన నౌకలకు జలమార్గాలను భారత్ నిషేధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ త్రివిధ దళాల ఉన్నతాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండంతో భారత్ ఏ క్షణమైనా ఎదురుదాడి చేయవచ్చని పాకిస్థాన్ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. సముద్రమార్గం లోనూ దాడి చేసే అవకాశం ఉన్నందున తుర్కియేను సంప్రదించి.. గస్తీ నౌకను తెచ్చుకున్నట్లు తెలుస్తోంది.
ఉన్నత స్థాయి సమావేశానికి పీటీఐ దుమ్మా!
భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాలు, తీసుకోవాల్సిన చర్యలను వివరించేందుకు ఆర్మీ ఉన్నతాధికారులు, ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని పాక్ ప్రభుత్వం నిర్ణయించింది. చేపట్టబోయే కార్యాచరణ గురించి పాక్ ఆర్మీ అధికారులు.. వివిధ పార్టీల నేతలకు వివరించాలని భావించారు. అయితే, ఈ సమావేశానికి హాజరుకాబోమని ఇమ్రాన్ ఖాన్కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఈ–ఇన్సాఫ్ (పీటీఐ) వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. చాలా కాలంగా ఉగ్రవాదాన్ని పీటీఐ ఖండిస్తోందని, పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ కూడా ఈ విషయంలో తన వైఖరిని పలుమార్లు బహిరంగ సమావేశాల్లోనూ నొక్కి చెప్పారని ప్రకటనలో పేర్కొంది.

## వారెన్ బఫెట్ వారసుడిగా 'గ్రెగ్ అబెల్'..

### లక్షల కోట్ల కంపెనీకి కొత్త సీఈఓగా బాధ్యతలు!



న్యూఢిల్లీ : బిజినెస్ ప్రపంచంలో "వారెన్ బఫెట్" అనే పేరు తెలియని వారు ఎవ్వరూ ఉండరంటే అతిశయోక్తి కాదు. వ్యాపార రంగంలో ఆయన చేసిన కృషి, అందుకున్న విజయాలు ప్రపంచవ్యాప్తంగా ఆయన్ను గుర్తించే విధంగా చేశాయి. బెర్క్షైర్ హాత్వే సంస్థను నిర్మించి, దాన్ని ఒక సామ్రాజ్యంగా తీర్చిదిద్దిన బఫెట్ ప్రస్తుతం 94 ఏళ్ల వయస్సులో ఉన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఆయన ఈ సంస్థకు నాయకత్వం వహిస్తూ వ్యాపార రంగంలో అపురూపమైన ముద్రవేశారు. గత పది ఏళ్లుగా బఫెట్ వారసుడి ఎంపికపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఈ ఊహాగానాలకు తెరదించుతూ, బఫెట్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపించే వారసుడిని అధికారికంగా ప్రకటించారు. బెర్క్షైర్ హాత్వే వైస్ చైర్మన్గా సేవలందిస్తున్న గ్రెగ్ అబెల్ను వారసుడిగా ఎంపిక చేసినట్లు బఫెట్ తెలిపారు. బోర్డు కూడా ఈ ఎంపికను అంగీకరించినట్లు వెల్లడించారు. గ్రెగ్ అబెల్తో పాటు మరో వైస్ చైర్మన్ అజిత్ జైన్ పేరును కూడా పరిశీలించారని బఫెట్ చెప్పారు. అయితే, అజిత్ జైన్ వయసు ఇప్పటికే 69 ఏళు కావడంతో, 62 ఏళ్ల వయసున్న అబెల్ను వారసుడిగా నిర్ణయించారు. ఎంతో కాలంగా కంపెనీకి కీలక నాయకుడిగా సేవలందిస్తున్న అబెల్నే చివరకు బఫెట్ వారసుడిగా ఎంపిక చేశారు. ఇక అసలు ఎవరు ఈ 'గ్రెగ్ అబెల్' అన్న విషయానికి వెళ్తే.. ఈయన కెనడాలోని ఆల్బెర్టా రాష్ట్రం ఎడ్మంటన్లో జన్మించారు. చిన్నతనంలో బాటిళ్లు సేకరించడం, అగ్నిమాపక యంత్రాలు సర్వీసింగ్ చేయడం వంటి పని చేసేవారు. అలా 1984లో ఆల్బెర్టా యూనివర్శిటీ నుంచి ఆనర్స్ డిగ్రీని పొందారు. తన కెరీర్ను అబెల్ ప్రైస్వాటర్ హౌస్కూపర్స్లో ప్రారంభించారు. తర్వాత కాల్ఎనర్జీకి మారి, అక్కడ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి.. అదే ఏడాది బెర్క్షైర్ హాత్వే సంస్థలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. తర్వాత కంపెనీ పేరు "బెర్క్షైర్ హాత్వే ఎనర్జీ"గా మార్చబడింది. ఇలా సంస్థ అభివృద్ధిలో అబెల్ కీలకపాత్ర పోషించారు. ఇక బెర్క్షైర్ హాత్వేలో గ్రెగ్ అబెల్ వివిధ విభాగాలను పర్యవేక్షిస్తారు. ఆయన నాయకత్వంలో %BNSF% రైల్వే, డైరీ క్వీన్ వంటి అనుబంధ సంస్థలు అభివృద్ధి చెందాయి. దీనితో ఇప్పుడు ఆయనకు అధికారికంగా సంస్థ సీఈఓ బాధ్యతలు అప్పగించబోతున్నారు.

## మీరు కోరుకున్నది జరుగుతుంది

### కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్

దిల్లీ: భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్) కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్పై దాడులకు ప్రయత్నించేవారికి తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్నాథ్.. ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్– పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. దిల్లీలో జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే.. రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే.. సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు.. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉంది" అని వ్యాఖ్యానించారు.



# ఎంపీ వేమిరెడ్డి ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్

## మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్..

అక్రమ మైనింగ్ పై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయంలో ఎన్నో గనులపై జరిమానాలు విధించారని తెలిపారు. ఇక, శోభారాణి మైన్ కు రూ. 32 కోట్ల మేర ఫైన్ విధించారు.. మైన్స్ శాఖ అధికారి నాయక్.. విచారణ చేసి ఆ గనిలో 35 వేల టన్నుల తెల్లరాయి ఉందని నివేదికలో తెలిపారు.. 7 నెలల తర్వాత లక్ష 25 వేల టన్నుల తెల్లరాయి ఉందని నివేదికలో రాశారు.. వీటిని తీసుకు వెళ్లేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు.. ఈ తెల్లరాయిని తీసుకెళ్లడానికి పర్మిషన్ ఇవ్వకపోయినా.. ఇచ్చినట్లు ఎమ్మార్వో చెబుతున్నారు.. గని కాల పరిమితి ముగిసిన తర్వాత అవి ప్రభుత్వ అధీనంలోకి వస్తాయి.. కానీ, ఇలాంటి గనులన్నింటినీ స్వాధీనం చేసుకుని అక్రమ మైనింగ్ చేస్తున్నారని మాజీ మంత్రి అనిల్ ఆరోపించారు.

ఇక, ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ చేస్తుంటే కేసులు కట్టడం లేదు అని అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం కూడా టిప్పర్లతో తెల్లరాయిని తీసుకు వెళుతున్నారు.. కూటమి సర్కార్ ప్రకటించిన కొత్త విధానం ప్రకారం గనుల వద్ద ఉన్న తెల్లరాయి నిల్వలను వేలం వేస్తామన్నారు.. ప్రభుత్వం వేలం వేస్తే రూ.500 కోట్ల దాకా ఆదాయం వస్తుంది.. కొన్ని గనులను అమర్ నాథ్ రెడ్డి నిర్వహిస్తున్నారు.. వీటిని పరిశీలించేందుకు ఎవరినీ అనుమతించడం లేదు.. గనుల వద్ద గూండాలను పెట్టారని ఆరోపించారు. అక్రమ మైనింగ్ లో భాగంగా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేస్తున్నారు.. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.. వీటన్నిటికీ ఎంపీ వేమిరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేమిరెడ్డి తన అనుచరులను మాట్లాడించకుండా తానే సమాధానం చెప్పాలి.. ఎవరు తెల్ల రాయి తీసినా తనకే అమ్మాలని వేమిరెడ్డి



భయపెడుతున్నారని మాజీ మంత్రి అనిల్ చెప్పుకొచ్చారు.

కాగా, అక్రమ మైనింగ్ ను స్వయంగా వెళ్లి పరిశీలిస్తాను అని వైసీపీ నేత అనిల్ కుమార్ తెలిపారు. గన్నులన్నింటినీ ప్రారంభించక పోతే యజమానుల తరఫున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. గనుల్లో అక్రమాలు చేస్తున్న ఎంపీ వేమిరెడ్డిపై ఎందుకు కేసు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను.. తన కంపెనీ కాకపోతే ఆయన ఎందుకు ఆన్సర్ ఇవ్వడం లేదు.. రూ.15 వందల కోట్ల మేర దోపిడీకి పాల్పడ్డారు.. గతంలోనే చెప్పా.. పే బ్యాక్స్ అందరికీ ఉంటాయని.. క్వార్ట్జ్ డంప్ ను వేలం వేయాలని డిమాండ్ చేస్తున్నా.. ఇలాగే అక్రమంగా మైనింగ్ కొనసాగిస్తే అందరికీ అవకాశం కల్పించాలి.. బడా బాబులకు మాత్రమే అవకాశం ఇవ్వడం మంచిది కాదు.. చేస్తే అందరికీ చేయాలి.. లేకుంటే ఆందోళన చేస్తానన్నారు. గనుల్లో 70 శాతం మంది బాధితులు టీడీపీ వాళ్లే ఉన్నారని అనిల్ కుమార్ యాదవ్ వెల్లడించారు.

## తిరుమల కల్యాణవేదికకు విశేష స్పందన

### 26వేలకుపైగా వివాహాలు జరిపించిన టీటీడీ



తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తోన్న ఉచిత వివాహాలకు విశేష స్పందన లభిస్తోంది. 2016 ఏప్రిల్ 25 నుంచి తిరుమల పాపావినాశనం రోడ్డులోని కళ్యాణ వేదిక వద్ద టీటీడీ ఉచితంగా వివాహాలు నిర్వహిస్తూ వస్తోంది. 2025 మే 1 వరకు టీటీడీ ఆధ్వర్యంలో 26,214 వివాహాలు జరిగాయని వెల్లడించింది. వివాహాలు నిర్వహించిన అనంతరం వధూవరులు, వారి తల్లిదండ్రులతో కలిపి మొత్తంగా ఆరుగురికి ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300) ద్వారా శ్రీవారి దర్శనాన్ని కల్పిస్తారు. దర్శనానంతరం ఉచితంగా 6 లడ్డూలను లడ్డూ కౌంటర్ల వద్ద అందిస్తారు. అయితే వివాహానికి వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. వారు రాలేని పరిస్థితిలో ఉంటే అందుకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.

### హెలికాప్టర్పైకి వైకాపా కార్యకర్తలు దూసుకెళ్లిన కేసు..

## పోలీసుల అదుపులో ఏడుగురు



అనంతపురం: గత నెలలో శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా రామగిరి వ ం డ ల ం కుంటిమద్దిలో మాజీ సీఎం వైఎస్ జగన్ (%జూ జీఝస్త్రబఅ%) పర్యటన సందర్భంగా హెలికాప్టర్పైకి వైకాపా కార్యకర్తలు దూసుకెళ్లిన కేసులో పురోగతి లభించింది. ఏడుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించి వారిని గుర్తించారు. మరికొంత మంది నిందితుల గాలింపు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ టీమ్స్ బెంగళూరు, విజయవాడ, హైదరాబాద్కు వెళ్లాయి.
ఏప్రిల్ 8న కుంటిమద్దిలో హెలికాప్టర్పైకి వైకాపా కార్యకర్తలు దూసుకెళ్లారు. కార్యకర్తలను నియంత్రించేందుకు యత్నించిన పోలీసులను వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్రెడ్డి దుర్భాషలాడారు. ఈ కేసులో ఇప్పటివరకు 15 మంది నిందితులను పోలీసులు గుర్తించారు.

## 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: ఈ నెల 16న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు వెళ్లనున్నారు. తమ కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి కవిత దంపతులు హాజరుకానున్నారు. విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇవ్వడంతో ఆమె ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు.తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ నెల 16వ తేదీన అమెరికాకు బయలుదేరి.. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. ఈ విదేశీ పర్యటనకు అనుమతినిస్తూ.. ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సీబిఐ ప్రత్యేక కోర్టు అనుమతిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

# కృష్ణా జలాలపై రాజీ పడే ప్రసక్తే లేదు

- దశాబ్ద కాలంగా కృష్ణా జలాశయాలను బి.ఆర్.ఎస్ పాలకులు ఏ.పి కీ ధారాదత్తం చేశారు
- ఎస్.ఎల్.బి.సి కి తాత్కాలిక విరామం మాత్రమే
- ఎస్.ఎల్.బి.సి పూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ పై సాంకేతిక నిపుణుల కమిటీ
- బి.ఆర్.ఎస్ పాలనలో దక్షిణ తెలంగాణాకు అన్యాయం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ కృష్ణా జలాశయాలపై రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆదివారం రోజున నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖాపై ఉమ్మడి నల్లగొండ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బి.ఆర్.ఎస్ పాలకులు దశాబ్దా కాలంగా తెలంగాణాకు చేరాల్సిన కృష్ణా జలాశయాలను ఆంధ్రప్రదేశ్ కు ధారదత్తం చేశారని ఆయన ఆరోపించారు.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్,నెల్లికంటి భిక్షం, లోకసభ సభ్యులు రఘువీర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి,శాసనసభ్యులు బి.లక్ష్మరెడ్డి,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,జయదిర్ రెడ్డి, బాలు నాయక్,నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్,ఆర్%డ%ఆర్ కమిషనర్ వినయ్ క్రిష్ణారెడ్డి,నీటిపారుదల శాఖా ఇ.ఎన్. సి లు శ్రీనివాస్ నల్గొండ, యాదాద్రి,సూర్యాపేట జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి,హనుమంతరావు, తేజస్ నందాలాల్ పవార్ ఇతర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాశయాల పంపకాల పట్ల బ్రిజేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పడిన కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ -2 పునఃప్రారంభించి 811 టి.యం.సి ల నీటిపంపకంపై తిరిగి పరిశీలన మొదలు పెట్టారన్నారు.
బి.ఆర్.ఎస్ పాలనలో అప్పటి పాలకులు కృష్ణా జలాశయాలను అక్రమంగా తరలించుకుని పోతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతోటే ఆంధ్రప్రదేశ్ పాలకులు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంచుకోవడంతో పాటు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు. బి.ఆర్.ఎస్ పాలనలో నీటిపారుదల రంగంలో దక్షిణ తెలంగాణాకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. గత పాలకులు 94 వేల కోట్లతో కాళేశ్వరం కట్టడంతో పాటు నీటిపారుదల రంగంపై కోటి 80 లక్షల కోట్లు ఖర్చు చేశారని అయినా కొత్తగా ఆయకట్టు స్థిరీకరణ చెయ్యలేక పోయారని ఆయన దుయ్యబట్టారు. అవే డబ్బులు దక్షిణ తెలంగాణాలో ఖర్చు చేసి ఉంటే ఎస్.ఎల్.బి.సి,పాలమూరు-రంగారెడ్డి, చేవెళ్ల-ప్రాణహిత, ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెళ్ళెంల,భీమా,నెట్టెంపాడు,కల్వకుర్తి, కోయిల సాగర్ లతో పాటు ఉత్తర తెలంగాణా లోని దేవాదుల, సీతారామ ప్రాజెక్టులు పూర్తి అయి ఉండేవన్నారు. నాగార్జున సాగర్,శ్రీరాంసాగర్ వంటి మేజర్ ప్రాజెక్టు లలో మట్టి,ఇసుక మేటలు చేరి నీటిసామర్థ్యం తగ్గిందని దానితో టెల్ ఎండ్ భూములకు నీటి లభ్యత కొరవడిన దృష్ట్యా పూడిక తీత పనులకు అంకురార్పణ చుట్టామన్నారు.
ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల ఆకాంక్ష అయిన ఎస్.ఎల్.బి.సి ని పూర్తి చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాను సశ్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు అయితే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిన దృష్ట్యా ఎస్.ఎల్.బి.సి పనులు నిలిచి పోయాయని ఇది తాత్కాలిక విరామం మాత్రమే నని ఆయన పేర్కొన్నారు. ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణకు గాను జాతీయ స్థాయిలో సాంకేతిక నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నామని,కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా పనులు పునరుద్ధరణ ఉంటుందని ఆయన చెప్పారు.
మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన ఎత్తిపోతల పథకాలు తుది దశకు చేరుకున్నాయన్నారు.జూన్ మాసంతానికి కేశవపురం ఎత్తిపోతల పథకం,2025 సంవత్సరం లోపు దున్న పోతుల గండి-చామల తండా ఎత్తిపోతల పథకం, బొత్తల పాలెం-వాడపల్లి ఎత్తిపోతల పథకం పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.కొత్త ఆయాకట్టును సేద్యం లోకి తీసుకొచ్చేందుకు ప్రారంభించిన ఎత్తిపోతల పథకాలతో పాటు చెక్ డ్యామ్ ల పూర్తికి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
ధాన్యం దిగుబడిలో తెలంగాణా రాష్ట్రం ఖరీఫ్ లో సృష్టించిన రికార్డును పునరావృతం చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
ఖరీఫ్ సీజన్ లో 66.7 ఎకరాల సేద్యానికి ను 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయితే తాజాగా యాసంగి సీజన్లో 55 లక్షల ఎకరాల సాగుకు గాను 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాదించిందని ఆయన తెలిపారు.ఇది ఆల్ టైం రికార్డని,యావత్ భారతదేశంలో కాదు కదా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు కుడా ఇంతటి దిగుబడి సాధించ లేదని ఆయన తెలిపారు
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం వ్యవదిలో ఖరీఫ్,రబీ కలిపి 281 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాదించాడం ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ఘనత మాత్రమే నన్నారు.పండిన దాన్యానికి మద్దతు ధర చెల్లించడంతో పాటు యావత్ భారత దేశంలో ముందెన్నడూ లేని రీతిలో సన్నలకు 500 రూపాయల బోనస్ అందించిన ఘనత కుడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.
అన్నింటికీ మించి నిరుపేదలకు ఆహార భద్రత కల్పించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పుకోవడానికి గర్వ పడుతున్నామన్నారు.
నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు రాష్ట్రంలో 84 శాతం ప్రజలకు అంటే 3.81 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామన్నారు పేదలకు అందించే సన్న బియ్యం పై 13000 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.



# నేటి నుంచి 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

- 200 శాస్త్రవేత్తల బృందాలు, ప్రతి బృందంలో నలుగురు సభ్యులు
- 1200 గ్రామాలలో పర్యటించనున్న బృందాలు
- ఒక్కొక్క వారం ఒక గ్రామం చొప్పున ఆరు వారాలు 6 గ్రామాలలో పర్యటించనున్న బృందం
- వానాకాలం 2025 కు రైతాంగంను పూర్తిగా సంసిద్ధం చేసేదిశలో రైతులకు సహకారం అందించనున్న శాస్త్రవేత్తల బృందాలు
- ఈ కార్యక్రమ పర్యవేక్షణకు వ్యవసాయశాఖ నుండి నోడల్ అధికారుల నియామకం

హైదరాబాద్ః తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి సాగు సంబంధిత అంశాలపై అవగాహన కల్పించేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే నూతన కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టనుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని మే 5 నుండి జూన్ 13 వరకు రాష్ట్రంలోని సుమారు 1200 గ్రామాలలో నిర్వహించనున్నారు.
ఈ సందర్భంగా సుమారు 200 పైగా శాస్త్రవేత్తల బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రిగారు తెలిపారు. దక్షిణ తెలంగాణ మండలాల్లో సుమారు 100 బృందాలు, ఉత్తర మరియు మధ్య తెలంగాణ మండలాల్లో సుమారు 50 బృందాలు పాల్గొంటాయన్నారు. ఒక్కో బృందం వారి రోజూవారి కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు, వారంలోని పని దినాలలో ఉదయం 8 గం॥ నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎంపిక చేసుకున్న గ్రామాలలోని రైతు వేదికల్లో గాని మరే ఇతర సౌకర్యవంతమైన ప్రదేశంలో గాని రైతులకు యూరియా వాడకం తగ్గించడం, రసాయనాలను జాగ్రత్తగా వాడటం, చెల్లింపు రశీదులను భద్రపరచడం, సాగు నీటి ఆదా, పంటల మార్పిడి, చెట్లను పెంచటంపై అవగాహన కల్పిస్తారన్నారు.ఈ అంశాలతో పాటు రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళకు సూచనలు మరియు సలహాలు అందజేస్తారు. ఒక్కో బృందంలో ఇద్దరు శాస్త్రవేత్తలతోపాటు వ్యవసాయ విద్యార్థులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర స్థానిక ప్రభుత్వ అధికారులు, అభ్యుదయ రైతులు, సంఘాలు పాల్గొంటారు. అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయంలోని అన్ని వ్యవసాయ కళాశాలలు, పాలిటెక్నిక్స్, వ్యవసాయ పరిశోధనా సంస్థలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలు, వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తాయి. విశ్వవిద్యాలయంలోని ఉన్నత స్థాయి అధికారులతో పాటు వివిధ మండలాల్లోని సహ పరిశోధనా సంచాలకులు, కళాశాలల డీన్లు దీనిని పర్యవేక్షిస్తారని మంత్రిగారు తెలిపారు.
ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా శాస్త్రవేత్తలకు మరియు విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అన్నదాతలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తెలుసుకునే అవకాశం కలుగుతుందని మంత్రిగారు ఆశాభావం వ్యక్తంచేశారు. ఇలాంటి కార్యక్రమాలు గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, కాని గత ప్రభుత్వాలు వాటిని పట్టించుకోనందున రైతులు ఇలాంటి అవకాశాలను దూరం చేసుకున్నారన్నారు. కానీ మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల శ్రేయస్సుకోసం, రైతులకు వ్యవసాయ సంబంధిత వివిధ అంశాలపై అవగాహన కల్పించేదిశగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, కావునా రైతులు పెద్ద ఎత్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని, అలాగే వారికి వ్యవసాయ సంబంధిత అంశాలపై గల అనుమానాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకోవాలని మంత్రిగారు సూచించారు.



# ఒక్క పరుగు.. ఒకే ఒక్క పరుగు..

## ఉత్కంఠ మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ ఓటమి

ఒక్క పరుగు.. ఒకే ఒక్క పరుగు తేడాతో రాజస్తాన్ రాయల్స్ ఓడిపోయింది. కోల్కతా నైట్ రైడర్స్ తో మ్యాచ్లో ఆఖరి బంతి వరకు పోరాడి చేదు అనుభవాన్ని మూటగట్టుకుంది. ఐపీఎల్-2025 (%ఖూా% 2025)లో భాగంగా రాజస్తాన్ ఆదివారం మధ్యాహ్నం నాటి మ్యాచ్లో కేకేఆర్తో తలపడింది.
ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన ఆతిథ్య కేకేఆర్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో రహ్మానుల్లా గుర్బాజ్ (35) రాణించగా.. సునీల్ నరైన్ (11) విఫలమయ్యాడు. ఈ క్రమంలో కెప్టెన్ అజింక్య రహానే (30), అంగ్రిష్ రఘువన్షీ (44) కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దారు.

**ఆండ్రీ రసెల్ తొలి ఫిఫ్టీ**

ఇక ఆఖర్లో ఆండ్రీ రసెల్ , రింకూ సింగ్ విశ్వరూపం ప్రదర్శించారు. రసెల్ 25 బంతుల్లో 4 ఫోర్లు, ఆరు సిక్సర్ల సాయంతో 57 పరుగులతో చెలరేగగా.. రింకూ ఆరు బంతుల్లో 19 పరుగులతో దుమ్ములేపారు. ఇద్దరూ కలిసి ఆఖరి వరకు నాటౌట్గా నిలిచారు. ఈ క్రమంలో 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి కేకేఆర్ 206 పరుగులు సాధించింది.
రాజస్తాన్ బౌలర్లలో మహీశ్ తీక్షణ, రియాన్ పరాగ్, జోఫ్రా ఆర్చర్, యుధ్వీర్ సింగ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక లక్ష్య ఛేదనలో ఆరంభంలోనే రాజస్తాన్కు వరుస షాకులు తగిలాయి. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (4), వన్డౌన్లో వచ్చిన కునాల్ సింగ్ రాథోడ్ (0) పూర్తిగా విఫలమయ్యారు.

**రియాన్ పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్**

వీరికి తోడు వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ (0), వనిందు హసరంగ (0) కూడా చేతులెత్తేశారు. ఇలాంటి కఠిన దశలో రియాన్ పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్తో మెరిశాడు. కేవలం 45 బంతుల్లోనే 95 పరుగులు సాధించాడు. అయితే, దురదృష్టవశాత్తూ హర్షిత్ రాణా బౌలింగ్లో షాట్కు యత్నించి వైభవ్ అరోరాకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు.
పరాగ్ అవుటైన తర్వాత జోఫ్రా ఆర్చర్ (12), శుభమ్ దూబే (25 నాటౌట్) ఆఖరి బంతి వరకు పోరాడారు. కానీ చివరి బాల్కు మూడు పరుగులు కావాల్సి ఉండగా.. ఆఖరి బంతికి ఆర్చర్ రనౌట్ కావడంతో రాయల్స్ ఇన్నింగ్స్కు తెరపడింది. 20 ఓవర్లు పూర్తయ్యే సరికి ఎనిమిది వికెట్ల నష్టానికి రాజస్తాన్ 205 పరుగుల వద్ద నిలిచిపోయింది.

ఫలితంగా కేకేఆర్ సొంతగడ్డపై ఒక్క పరుగు తేడాతో గెలిచి ప్లే ఆఫ్స్ ఆశలను సజీవం చేసుకుంది. ఇక ఈ సీజన్లో ఇప్పటికి పన్నెండు మ్యాచ్లు పూర్తి చేసుకున్న రాజస్తాన్కు ఇది తొమ్మిదో పరాజయం. దీంతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. మరోవైపు.. 11 మ్యాచ్లలో ఐదు గెలిచిన కేకేఆర్ ఆరో స్థానానికి ఎగబాకింది.

**ఐపీఎల్ 2025: కేకేఆర్ వర్సెస్ రాజస్తాన్**

కేకేఆర్ స్కోరు: 206/4 (20)
రాజస్తాన్ స్కోరు: 205/8 (20)
ఫలితం: ఒక్క పరుగు తేడాతో రాజస్తాన్పై కేకేఆర్ విజయం
ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్: ఆండ్రీ రసెల్







## అథ్లెట్ల కోసం దేశంలో మొట్టమొదటి బ్రెయిన్ ట్రైనింగ్ ల్యాబ్



హైదరాబాద్: వోక్సెన్ విశ్వవిద్యాలయంను సందర్శించిన రిటైర్డ్ భారత క్రికెటర్ మరియు మాజీ బిసిసిఐ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్ కె ప్రసాద్, వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీ మౌలిక సదు-పాయాలను అన్వేషించటంతో పాటుగా తమ క్రికెట్ అకాడమీ , సిక్స్ఎస్ స్పోర్ట్స్ తో కలిసి బ్రెయిన్ ట్రైనింగ్ ల్యాబ్ మరియు బయోమెకానిక్స్ టెక్ ప్రారంభించారు.
ఈ విప్లవాత్మక కార్యక్రమంలో అత్యంత కీలకంగా బ్రెయిన్ ట్రైనింగ్ ల్యాబ్ ఉంది, ఇది సాంప్రదాయ క్రీడా పనితీరుతో న్యూరోసైన్స్ , కాగ్నిటివ్ శిక్షణను అనుసంధానించే ఒక ఆవిష్కరణ. దీనిని విస్తరిస్తూ, వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీ అత్యాధునిక స్పోర్ట్స్ బయోమెకానిక్స్ టెక్నాలజీలను కలిగి ఉన్న అత్యాధునిక స్పోర్ట్స్ సైన్స్ సెంటర్ను కూడా పరిచయం చేసింది. ప్రపంచ అథ్లెటిక్స్ పతక విజేత %డ% ఒలింపియన్ అంజు బాబీ జార్జ్ మాట్లాడుతూ "ఇది ఈ దేశానికి కొత్తదాన్ని తెస్తుందని ఆశిస్తున్నాను" అని అన్నారు.
గోపీచంద్ అకాడమీ వ్యవస్థాపకుడు మరియు ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, "ఇది నాకు చక్కటి భాగస్వామ్యంగా అనిపిస్తోంది. మనకు ప్రతి స్థాయిలో మార్గదర్శకత్వం అవసరం - సమిష్టిగా మనం ఈ రోజు దానిని పరిష్కరిస్తున్నాము. రాబోయే సంవత్సరాల్లో, ఇది దేశానికి గేమ్ ఛేంజర్గా మారుతుందని ఆశిస్తున్నాను" అని అన్నారు. " క్రీడలు అంటే కేవలం శారీరక సామర్థ్యం గురించి కాదు, ఒక వైఖరి - ఒక వ్యక్తి యొక్క అంతర్గత పోరాటం. మనం శారీరక అక్షరాస్యత గురించి మాట్లాడుతాము. విద్య మరియు క్రీడల కలయిక ఖచ్చితంగా సహాయపడుతుంది" అని ఎంఎస్ కె ప్రసాద్ అన్నారు.
వోక్సెన్ విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రౌల్ వి. రోడ్రిగ్జ్ మాట్లాడుతూ, "బ్రెయిన్ ట్రైనింగ్ ల్యాబ్ ప్రారంభం వోక్సెన్ , భారతీయ క్రీడలకు ఒక ముఖ్యమైన మైలురాయి. సిక్స్ఎస్తో ఈ భాగస్వామ్యం ద్వారా, అథ్లెట్ల మనస్సు మరియు శరీరాన్ని పెంపొందించే పర్యావరణ వ్యవస్థను మేము సృష్టిస్తున్నాము.." అని అన్నారు.
"సిక్స్ ఎక్స్ అనేది గుర్తింపు పొందిన స్పోర్ట్స్ సైన్సెస్ కంపెనీ. విద్య, ఆరోగ్యం మరియు మానసిక ఒత్తిడి మధ్య సమతుల్యత కీలకం. %మీూఖ% ప్రసాద్, అనిల్ నయ్యర్, అంజు బాబీ జార్జ్ మరియు పుల్లెల గోపీచంద్ లతో అదే దృక్పథాన్ని పంచుకుంటూ, మేము ఒక సాధారణ కారణం కోసం కలిసి వస్తున్నాము. పిల్లల కోసం భారతీయ క్రీడలో విప్లవాత్మక మార్పులు చేయటంతో పాటుగా ఒలింపిక్ ఛాంపియన్లను తయారు చేస్తాము" అని సిక్స్ఎస్ స్పోర్ట్స్ సీఈఓ ఆంటోనీ చాకో అన్నారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా



పాన్ ఇండియా స్థాయిలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సిని మాల్లో 'థగ్‌లైఫ్' ప్రత్యేకంగా నిలు స్తోంది. ఇండియన్ సినిమాలో రెండు పవర్ హౌసెస్ ఉలగనాయగన్ కమల్ హాసన్, విజనరీ డైరెక్టర్ మణిరత్నం మూడున్నర దశాబ్దాల తరువాత ఈ సినిమాతో మళ్లీ కలసి రావడం విశేషం. వీరి కాంబినేషన్ లో వచ్చిన లెజెండరీ మూవీ నాయకుడు భారత చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలి చింది. అందుకే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్నం టుతున్నాయి. మాఫియా గ్యాంగ్‌స్టర్

## 'థగ్ లైఫ్' నుంచి ఫస్ట్ సింగిల్

నేపథ్యంలో సాగే ఈ కథలో ఇంటెన్స్ డ్రామా, ఎమోషన్స్‌తో నిండిన కథ నాన్ని 'థగ్ లైఫ్' అందించబోతోంది. ఈ ఉత్సాహానికి మరింత ఊపునిచ్చే అంశం హీరో సింబు కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ పాత్ర కథకు బలాన్ని, డైనమిజాన్ని అందించనుంది. ఈ చిత్రంలో త్రిషా కృష్ణన్, సాన్యా మల్హోత్రా, అశోక్ సెల్వన్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి, జోజు జార్జ్ ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రంలోని ఫస్ట్ సాంగ్ 'జింగుచా' వెడ్డింగ్ యాంథమ్‌గా అదరగొట్టింది. రెహమాన్ తన ప్రత్యేక శైలిలో ఆధునిక బాణీలతో ఈ పాటను అద్భుతంగా మలిచారు. మంగ్లీ, శ్రీకృష్ణ, ఆశిమా మహాజన్, వైశాలి సామంత్ ప్లజెంట్ వోకల్స్ తో పాటకు ప్రాణం పోశారు. అనంత శ్రీరామ్ రాసిన లిరిక్స్ పాటకి పండుగ వాతావరణాన్ని ఇచ్చాయి. ఇది శబ్దాల, నృత్యాల, సాంస్కృతిక ఉత్సవంగా నిలుస్తోంది.

## రానా దగ్గుబాటి, లోకా లోకా క్రూ సందడి

మియామి ఎఫ్1 వీకెండ్ ఈసారి ఒక దేశీ ట్విస్ట్ తో మరింత సంచలనం రేపింది. ఇండియన్ యాక్టర్, ఎంటర్‌ప్రెన్యూర్ రానా దగ్గుబాటి, తన లోకా లోకా టకీలా టీంతో కలిసి నగరంలోని అత్యంత ఎక్స్‌క్లూజివ్ పార్టీల్లో సందడి చేస్తూ కనిపించారు. హాలీవుడ్ గ్లామర్, హిప్‌హాప్ స్టార్‌లు, ఇండియన్ స్టైల్ లో ఈ వేడుకలో 50 సెంట్స్, ఫ్లో రిడా, ఆస్కార్ విజేత క్యూబా గూడింగ్ జూనియర్‌లు రానా, అతని టీంతో కలిసి సందడి చేశారు. ఈ జోష్ మియామి నగర మంతా చర్చగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా తన విజన్‌కి పేరుపొందిన రానా, ఈ వేడుకలో తన భాగస్వాములు అయిన ఇండియన్ మ్యూజిక్ స్టార్ అనిరుధ్, సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్ శ్రీ హర్ష వడ్లమూడితో కలిసి తమ ప్రీమియమ్ టకీలా బ్రాండ్ అయిన లోకా లోకాను ప్రమోట్ చేస్తున్నారు. ఎఫ్1 మియామి గ్రాండ్ ప్రిక్స్‌కు ప్రపంచం నలుమూలల నుండి సెలబ్రిటీలు, రేసింగ్ స్టార్లు వచ్చి చేరగా, లోకా లోకా పార్టీ హై-ప్రొఫైల్ నెట్‌వర్కింగ్ కి స్టేజ్‌గా నిలిచింది. ఫోటోలు, వీడియోల్లో రానా లైట్ మూడ్‌లో కనిపించగా, క్యూబా గూడింగ్ జూనియర్‌తో నవ్వులు పంచుకున్నారు, అలాగే 50 సెంట్స్‌తో బ్యాక్‌స్టేజ్‌లో కలిసాడు. ఇంతలో 50 సెంట్స్ తన సర్ప్రైజ్ పెర్ఫార్మెన్స్‌తో సందడిని మరింత పెంచాడు. ఇది ఇండియన్ ట్యాలెంట్, అమెరికన్ స్టైలుతో కలసిన ఒక స్టైలిష్ కలయికగా మారింది.



## కంటెంట్ కోసం $10 బిలియన్లు ఖర్చు చేస్తున్న జియోస్టార్

భారతదేశంలో గత 30 ఏళ్లుగా మీడియా, వినోద రంగంలో వస్తోన్న మార్పులు అందరం చూస్తూనే ఉన్నాం. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వేవ్స్ సమ్మిట్ ఘనంగా జరిగింది. గురువారం (మే 1) నాడు జియో కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జియోస్టార్ వైస్ చైర్మన్ ఉదయ్ శంకర్, మీడియా పార్టనర్స్ ఆసియా మేనేజింగ్ & ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వివేక్ కౌటో మధ్య ఆసక్తికరమైన సంభాషణలు జరిగాయి. జియోస్టార్ వైస్ చైర్మన్ ఉదయ్ శంకర్ మాట్లాడుతూ..'గత 25 నుండి 30 సంవత్సరాలలో భారతీయ మీడియా రంగం గణనీయంగా మార్పులకు లోనైంది. స్ట్రీమింగ్ వీడియో వినియోగం పెరిగింది. 90ల ప్రారంభంలో ఉపగ్రహ టెలివిజన్ ప్రారంభం, తదుపరి కేబుల్, శాటిలైట్ ఛానెల్స్ వంటి మార్పులు వచ్చాయి. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో దశాబ్దా లుగా వృద్ధి చెందకుండా వేగంగా స్వీకరించడానికి అనువైన అంశం. గత దశాబ్ద కాలంలోనే జియోతో టెలివిజన్, వీడియో వినియోగం మరింతగా పెరిగింది. దేశీయ చొర వలతో పాటు ఎఫ్‌డీఐ నియంత్రణ సడలింపు ద్వారా ప్రభుత్వం ఇచ్చే సౌలభ్యాల్ని గుర్తించడం ద్వారా కూటో దీనిని నిర్మించారు. తరువాత అతను పంపిణీ వైపు నడిచారు. టెలివిజన్, 4G విప్లవం, హాట్‌స్టార్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ఆవిర్భావంతో జనాల వద్దకు కంటెంట్ మరింత సులభంగా చేరింది. దాదాపు 700 మిలి యన్ల మంది ఇప్పుడు స్ట్రీమింగ్ కంటెంట్‌తో నిమగ్నమై ఉన్నారని సర్వే చెబుతోంది. ప్రాంతీయ భాషల్లో మార్కెట్ గణనీయంగా విస్తరిం చింది. ప్రపంచ వ్యాప్తంగా విజయవంతమైన కంటెంట్‌ను భారతదేశానికి తీసుకురావడం మంచి పరిణామం.




## గోకులం సిగ్నేచర్ జూవెల్స్
### సరికొత్త షోరూమ్ ప్రారంభోత్సవం

గోకులం సిగ్నేచర్ జువెల్స్ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. కూకట్‌పల్లి లోని నెక్సస్ మాల్ ఎదురుగా ఉన్న వాసవి శ్రీశ్రీ సిగ్నేచర్‌లో 'గోకులం సిగ్నేచర్ జువెల్స్' సరికొత్త షోరూమ్‌ను హీరోయిన్ కాజల్ అగర్వాల్ చేతులమీదుగా ప్రారంభించారు. తెనాలికి గర్వకారణమైన గోకులం సిగ్నేచర్ జువెల్స్ ఇప్పుడు హైదరాబాద్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడం ఆనందంగా ఉందని నిర్వాహకులు శ్రీ పొత్తూరి సుబ్బారావు, శ్రీమతి పొత్తూరి లలిత కుమారి, బాబురావు అన్నారు. భారతీయ మహి ళల స్కిన్ టోన్‌కు తగ్గట్టుగా సిల్వర్‌లో సరికొత్త అధ్యాయానికి నాంది పలికారు. ఈ ప్రారంభోత్సవ వేడుక సందర్భంగా మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, "గోకులం సిగ్నేచర్ జువెల్స్" షోరూ మ్‌లో సిల్వర్ జ్యువలరీ, లాబ్ గ్రోన్ డైమండ్స్, వివాహ వేడుకలు మరియు అన్ని సందర్భాలకు ప్రత్యేక కలెక్షన్స్ ఉన్నాయి. డైమండ్ సెట్‌ను ధరించి చూసినప్పుడు చాలా బాగుంది' అని తెలిపారు.




## 'జగదేక వీరుడు అతిలోక సుందరి' తగ్గని క్రేజ్

తెలుగు చిత్ర పరిశ్రమలో, మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఎప్పటికీ నిలిచిపోయే ఓ క్లాసిక్ చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందరి'. ఈ క్లాసిక్ చిత్రాన్ని మళ్లీ ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నారు. మే 9న ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నారు. కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన ఈ ఐకానిక్ సోషియో-ఫాంటసీ చిత్రం విడుదలై 35వ సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రీ రిలీజ్ చేస్తున్నారు. మే 9, 1990న జగదేక వీరుడు అతిలోక సుందరి విడుదలైంది. అప్పటి వరకు ఉన్న రికార్డులన్నీ కూడా ఈ చిత్రం చెరిపేసింది. అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ ఓ కల్ట్ క్లాసిక్ అనేలా ఈ మూవీ నిలిచిపోయింది. ఈ చిత్రం విడుదలైనప్పుడు దాని క్రేజ్ గురించి ఒక్క మాటలో ఓ ఉదాహరణగా చెప్పాలంటే.. రూ. 6 ధర ఉన్న టిక్కెట్ మొదటి మ్యాట్నీ షోకే బ్లాక్ మార్కెట్‌లో రూ. 210 వరకు అమ్ముడయ్యాయి. అంటే దగ్గరదగ్గరగా 35 రెట్లు అన్నమాట. జగదేక వీరుడు అతిలోక సుందరిలో మెగాస్టార్ చిరంజీవి టూరిస్ట్ గైడ్‌గా, లెజెండరీ శ్రీదేవి ఇంద్రజ పాత్రను పోషించారు. ఈ చిత్రంలో అమ్రిష్ పూరి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామి రెడ్డి, బేబీ షాలిని, బేబీ షామిలీ వంటి వారు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. ఆ కాలంలో అత్యంత ఖరీదైన భారతీయ చిత్రంగా నిర్మాత సి. అశ్వినీ దత్ తన ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ బ్యానర్ మీద నిర్మించిన సంగతి తెలిసిందే. 'అబ్బ నీ తీయని దెబ్బ' అనే ఐకానిక్ పాట గురించి మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ .. 'ఈ పాటను ఒక రోజులోపు కంపోజ్ చేశామని తెలిస్తే అంతా ఆశ్చర్య పోతారు. ఇళయరాజా ఉదయం 9 గంటలకు ఆ పాటపై పని చేయడం ప్రారంభించారు.



## దిల్ రాజు లోర్వెన్ AI స్టూడియోని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లాలి- ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు

'మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని సినీ రంగంలోకి పరిచయం చేయాలనే దృఢ సంకల్పంతో దిల్‌రాజు 'లోర్వెన్ AI' స్టూడియోని లాంచ్ చేయడం అభినందనీ యం. 'లోర్వెన్ %ూ×%' స్టూడియో ఎంటర్‌టైన్‌మెంట్ వరల్డ్‌ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను'అన్నారు తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు 'లోర్వెన్ AI' స్టూడియోని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌కి తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ పరిశ్రమకు చెందిన అతిరథమహారథులు హాజరైన ఈ వేడుకు చాలా గ్రాండ్‌గా జరిగింది. 'లోర్వెన్ AI' స్టూడియో లాంచ్ ఈవెంట్‌లో తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ డి



శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా మిత్రులు దిల్ రాజు గారు మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని సినీ రంగంలోకి పరిచయం చేయాలనే దృఢ సంకల్పంతో 'లోర్వెన్ AI' స్టూడియోని లాంచ్ చేస్తున్న సందర్భంలో వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పేరుగాంచిన నిర్మాతలు దర్శకులు సినీ రంగంలో వివిధ స్థాయిల్లో వారి పాత్ర నిర్వహిస్తున్న అందరికీ నమస్కారం. దిల్ రాజు విజన్ కి కంగ్రాజులేషన్స్. మూవీ వరల్డ్ కి ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీని బిల్డ్ చేసిన దిల్ రాజుకి వారి టీంకి అభినందనలు. క్వాంటం నెక్స్ట్ లెవెల్ ఆఫ్ టెక్నాలజీ. వారు 'లోర్వెన్ AI' స్టూడియోలో భాగస్వామ్యం కావడం అభినందనీయం. తెలంగాణ టెక్నాలజీ డ్రివెన్ స్టేట్. గత మూడు దశాబ్దాలుగా మనం లీడర్స్ ఆఫ్ టెక్నాలజీ అని ఈ వరల్డ్ కి ప్రూవ్ చేసుకున్నాం. హాలీవుడ్ కి ధీటుగా హైదరాబాదు ఎదుగుతోంది. ఈరోజు జరిగిన నాలుగు ప్రొడక్ట్స్ లాంచ్ ఎంటర్టైన్మెంట్ లో గేమ్ చేంజర్స్ అనిపిస్తున్నాయి. ఈ టెక్నాలజీని మూవీతో బ్లెండ్ చేయడమనేది ఎంటర్‌టైన్మెంట్ నెక్స్ట్ లెవెల్ స్టెప్. దిల్ రాజు వారి టీం కలిసి చేసిన ఈ ప్రోడక్ట్ అద్భుతం. చాలా సినిమాలు ఎఐ ఇంటిలిజెన్స్ ఆధారంగా వస్తున్నాయి. క్రియేటివిటీని డూప్లికేట్ చేయలేం గానీ క్రియేటివిటీని టెక్నాలజీ తో ఎన్హాన్స్ చేయవచ్చు. టెక్నాలజీ కొత్త అవకాశాలు తెరపైకి వస్తాయి. కొత్త కొత్త ఉద్యోగాలు వస్తాయి. చాలా జాబ్స్ క్రియేట్ అవుతాయి. ప్రతి రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అడాప్ట్ చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది అన్నారు.

## 'పాంచ్ మినార్' నుంచి జాను మేరి జాను సాంగ్

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పాంచ్ మినార్'. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్.ఎల్.పి. బ్యానర్ పై మాధవి, ఎమ్.ఎస్. ఎమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్సాంగ్, టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ జాను మేరి జాను సాంగ్ ని రిలీజ్ చేశారు. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్ ని క్యాచి ట్యూన్ గా కంపోజ్ చేశారు. వినాయక్ ఈ పాటని ఎనర్జిటిక్ గా పాడారు. శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సాంగ్ లో రాజ్ తరుణ్, రాశి సింగ్ కెమిస్ట్రీ ఇంట్రస్టింగ్ గా వుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది. ఈ చిత్రంలో రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ఆదిత్య జవ్వాది డీవోపీ కాగా ప్రవీణ్ పూడి ఎడిటర్. 'బేబీ' సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్.



## తిరువనంతపురంలో "ఐ యామ్ గేమ్" షూటింగ్

దుల్కర్ సల్మాన్ హీరోగా, నహాస్ హిదాయత్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మకమైన సినిమా "ఐ యామ్ గేమ్" తిరువనంతపురంలో గ్రాండ్ పూజతో షూటింగ్ ప్రారంభమైయింది. ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మానే తన స్వంత బ్యానర్ వేఫారర్ ఫిల్మ్స్ పై నిర్మిస్తున్నారు. పూజ కార్యక్రమానికి ప్రధాన తారాగణం హాజరయ్యారు. అందులో ప్రముఖ నటులు యాంటోని వర్గీస్, తమిళ దర్శక-నటుడు మిస్కిన్ ముఖ్యంగా పాల్గొన్నారు. మిస్కిన్ ఈ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రానికి కథను సజీర్ బాబ, ఇస్మాయిల్ అబుబక్కర్, బిలాల్ మొయిదు అందించారు. డైలాగ్ రైటర్స్ గా ఆధర్ష్ సుకుమారన్, షహబాస్ రషీద్ పని చేస్తున్నారు. ఇది దుల్కర్ సల్మాన్‌కు 40వ చిత్రం కావడం విశేషం, అలాగే నహాస్ హిదాయత్ బ్లాక్‌బస్టర్ 'ఆర్‌డిఎక్స్' తర్వాత దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం మరో హైలెట్. యాంటోని వర్గీస్, మిస్కిన్ ఈ చిత్రంలో భాగమవుతున్నారని ప్రకటించడంతో ఇప్పటికే అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. తిరువనంతపురంలో చిత్రీకరణ మొదటి షెడ్యూల్ కొనసాగుతోంది. ఇది దుల్కర్ ఇప్పటి వరకు చేసిన మలయాళ చిత్రాలలో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతోంది. ఇందులో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నాయి. ప్రత్యేకంగా రూపొందించిన టైటిల్ పోస్టర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పింది.




## విశ్వంభర నుంచి అవనిగా త్రిష కృష్ణన్

మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన పోస్టర్లు, విజువల్ వండర్ టీజర్, ఆధ్యాత్మికంగా నిండిన ఫస్ట్ సింగిల్-రామరా మతో భారీ అంచనాలను పెంచింది. యు.వి. క్రియేషన్స్ విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్ పాత్ర పోషిస్తున్నారు. త్రిషకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, విశ్వంభరలోని ఆమె పాత్ర అవనిగా పరిచయం చేశారు. రాజసం ఉట్టిపడే చీరకట్టులో మెరిసిపోతు కనిపించారు త్రిష. ఈ పోస్టర్ కి ట్రమండస్ రెస్పాన్స్ వస్తోంది. వశిష్ఠ విజన్, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందుతున్న విశ్వంభర పురాణ గాధలను మోడరన్ సినిమాతో బ్లెండ్ చేస్తోంది. హై క్వాలిటీ వి.ఎఫ్.ఎక్స్, భారీ సిజిఐ బడ్జెట్, అద్భుతమైన కథ ప్రేక్షకులకు విజువల్ వండర్ ఎక్స్‌పీరియన్స్ ని అందించబోతోంది. ఈ చిత్రంలో ఆశికా రంగనాథ్ మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి డీవోపీ చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్.



## జూలై 4న వరల్డ్ వైడ్ "తమ్ముడు"

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దర్శకుడు శ్రీరామ్ వేణు పుట్టిన రోజు సందర్భంగా "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. జూలై 4న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఓ స్పెషల్ వీడియో క్రియేటివ్‌గా, ఎంటర్‌టైనింగ్‌గా ఉండి ఆకట్టుకుంటోంది. "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ డిఫరెంట్‌గా ప్లాన్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో నటించిన వివిధ భాషలకు చెందిన యాక్టర్స్ స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, లయ, బేబి శ్రీరామ్ దీత్య ఒక్కొక్కరుగా డైరెక్టర్ శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీళ్లు తనకు బర్త్ డే విశెస్ చెప్పేందుకు వచ్చారని శ్రీరామ్ వేణు అనుకోగా... వాళ్లు మాత్రం "తమ్ముడు" సినిమా రిలీజ్ ఎప్పుడు ?, ప్రమోషన్ ఎప్పుడు బిగిన్ చేస్తారు ? అడుగుతారు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్న లయ. 'తన పోస్టర్ కూడా రిలీజ్ చేయలేదు, రిలీజ్ డేట్ చెప్పడం లేదు' అని అడుగుతుంది. చివరలో బేబి శ్రీరామ్ దీత్య కూడా 'నేను థర్డ్ క్లాస్ లో ఉన్నప్పుడు మూవీ స్టార్ట్ చేశారు, ఇప్పుడు నేను ఫిఫ్త్ క్లాస్ చదువుతున్నా, మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడు '? అని అడుగుతుంది. దీంతో డైరెక్టర్ శ్రీరామ్ వేణు వాళ్లకు ఏం చెప్పాలో తెలియక మీకు ఇన్ఫామ్ చేస్తానంటూ పంపిస్తారు. చివరలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ శ్రీరామ్ వేణు బర్త్ డే కేక్ కట్ చేయడంతో పాటు జూలై 4న "తమ్ముడు" మూవీ రిలీజ్ అంటూ ప్రకటిస్తారు. మంచి ఫన్ తో డిజైన్ చేసిన ఈ వీడియో క్రియేటివ్ గా ఉండి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది.శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044